

### బేస్తవారిపేట మండలంలో వేలం పాటల ద్వారా

# మద్యం బెల్ట్ షాపులు..?

**గ్రామాల్లో పగలు రాత్రి అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు...!**

**ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాప్ లను కట్టడి చేస్తారా..? లేదా..??**

**బెస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 26:**

గ్రామాల్లో అక్రమ మద్యం, నాటు సారా, గంజాయిలాంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం గ్రామాలకు, అధికారులు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాలకు మధ్యస్థంగా ఉన్నటువంటి కంభంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అక్కడ కార్యాలయం ప్రైవేటు భవనములో ఏర్పాటు చేసినప్పటి నుండి అక్కడి అధికారులు మరియు సిబ్బంది, కార్యాలయ నిర్వహణ ఖర్చులు, వాహనాలకు ఇంధనము మరియు వారు ఆదాయ వనరులు సమకూర్చుకుంటున్నారనే ఆరోపణలు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కానీ ప్రస్తుతం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో అధికారులు మరియు సిబ్బంది మామూళ్ల మత్తులో ఉండడంతో ఆ శాఖకు చెడ్డ పేరు తెచ్చిపెడుతుంది.ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడ బెల్ట్ షాపులు లేవు. బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నివారించాము ఎక్కడైనా గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లాస్థాయి అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నారే కానీ వారి ప్రకటనలు ఆచరణలో అవి పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా మరియు జిల్లా ఎస్పీ దామోదర్ ఎప్పటికప్పుడు స్థానిక పోలీస్ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఎక్కడా గంజాయి, మద్యం, నాటు సారా అమ్మేవారిపై ప్రత్యేక నిఘా పెట్టి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని కంభం ఎక్సైజ్ అధికారులకు అవి ఏమి పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.జిల్లాలో ఎక్కడ లేనివిధంగా ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలంలోని కు గ్రామాల్లో సైతం మద్యం బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించి మద్యం విక్రయిస్తున్న సంఘటనలు వెలుగులోనికి వస్తున్నాయి. ఒక గ్రామంలో ఒక్కరే మద్యం అమ్మే విధంగా గ్రామ పెద్దలతో చర్చించి గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి ఆ డబ్బులు ఉపయోగించే విధంగా వేలంపాటలను గత మార్చి ,ఏప్రిల్ నెలలో నిర్వహించారు. అలాగా అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేందుకు మండలంలోని జెన్నివారిపల్లి గ్రామంలో 3లక్ష 62 వేల రూపాయలు,జెసి అగ్రహారం గ్రామంలో 3లక్ష 20 వేల రూపాయలు, బసినేపల్లి గ్రామంలో 40 వేల రూపాయలు, గలిజేరుగుళ్ళలో 2 లక్షల50 వేల రూపాయలకు, చిన్నఓబినేని పల్లెలో 1 లక్ష 30 వేల రూపాయలకు అదేవిధంగా మరికొన్ని గ్రామాలలో గ్రామరాశి మీద పెద్ద మనుషులు సమక్షంలో దేవాలయాల వద్ద వేలం పాటలు పాడి మద్యం విక్రయాలను సాగిస్తున్నారు. బేస్తవారిపేట మండలంలో ప్రభుత్వం మూడు మద్యం షాపుల ద్వారా విక్రయాలు సాగిస్తుండగా ఉదయం 10గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిబంధనల ప్రకారం అమ్మకాలు సాగించాలి. బేస్తవారిపేట మండల కేంద్రంలో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో అనధికారికంగా మద్యం బెల్ట్ షాపుల ద్వారా విక్రయాలు ప్రతిరోజు తెల్లవారుజామున నుండి రాత్రి 11 గంటల వరకు విక్రయాలు బహిరంగంగానే విక్రయాలు జరుపుతున్నారు. మండలంలోని కొన్ని వేలంపాట నిర్వహించని గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వాహకుల మధ్య పోటీ నెలకొనడంతో,మద్యం క్వార్టర్ బాటిల్ కు 50రూపాయలు లాభంతో విక్రయాలు సాగిస్తున్నారు. కంభం ఎక్సైజ్ అధికారులు మాత్రం తమకు ఎందుకులే అని పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తూ నెలవారి మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారనేది ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపులకు గ్రామాలను బట్టి రోజుకు ఒక్కొక్క గ్రామానికి2 నుండి 10 కేసుల మద్యం సరఫరా అవుతున్నట్లు సమాచారం. మద్యం సీసాలు ఏ షాపుల నుండి విక్రయిస్తున్నారో ఎక్సైజ్ అధికారులు తేల్చాల్సి ఉంది. బేస్తవారి పేట మండలంలో స్థానిక పోలీసులు పలు గ్రామాల్లో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి దాదాపు 40 కేసులు నమోదు చేశారు.కానీ బెల్ట్ షాప్ యజమానులను మాత్రం ఎక్సైజ్ అధికారులు పట్టించుకో కోవడం లేదని స్థానిక పోలీసుల దాడులు ఎక్కువయ్యాయని నిట్టూరుస్తున్నారు.గ్రామాల్లో వేలంపాటలు నిర్వహించి మద్య విక్రయిస్తున్న వారిపై ఎక్సైజ్ అధికారులు ఇప్పటివరకు రెండు మూడు కేసులు మినహా నమోదు చేయకపోవడంతో ఎక్సైజ్ సిబ్బంది మామూళ్ల పర్వం ఎంతవరకు ఉందో ప్రజలే అర్థం చేసుకోవాల్సి ఉంది. కంభం ఎక్సైజ్ అధికారులకు సిబ్బందికి గ్రామాల్లో నిర్వహిస్తున్నటువంటి బెల్ట్ షాపులపై పూర్తి అవగాహన ఉన్నా వారి వద్ద నుండి నెలవారి మామూలను పక్కాగా సిబ్బంది వసూలు చేస్తూ ఉన్నారనేది పక్క సమాచారం. మామూలు తీసుకోకపోతే బహిరంగంగానే గ్రామాల్లో మెయిన్ రోడ్ల వెంట వేలం పాడిన వ్యక్తులు మద్యం విక్రయిస్తుంటే ఆ శాఖ అధికారులు ఎందుకు మిన్నకుంటున్నారు.జిల్లాస్థాయి అధికారులు చొరవ తీసుకొని పై గ్రామాల్లో బహిరంగంగా వేలంపాటలు నిర్వహించి మధ్య విక్రయాలు సాగిస్తున్న వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

### అధికారులు లేకుండా

# గ్రామసభలేంటి..?

**ప్రభుత్వ కార్యక్రమాన్ని అభాసు పాలు చేస్తున్నా అధికారులు**

**నామమాత్రంగా కార్యక్రమాల నిర్వాహణ,అంత షో అంటు విమర్శలు**



**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 26**

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించాలని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.వైసిపి పాలనలో భూ ఆక్రమణలు, రికార్డుల ట్యాంపరింగ్, వెబ్‌ల్యాండ్‌లో భూ యజమానుల పేర్లు మారినట్లు టిడిపి కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. వీటితో పాటు 22(ఎ) నిషేధిత భూములు, ఇనాం భూములు, మాన్యాలు, అసైన్‌మెంట్ భూముల క్రమబద్ధీకరణలో అనర్హులకు పెద్దపీట వేసినట్లు కోన్ని గ్రామాలలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో గ్రామ సభలు పెట్టడం ద్వారా మాత్రమే అక్రమార్కులకు చెక్ పెట్టవచ్చని ప్రభుత్వం భావించి, గ్రామాలలో రెవిన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుంటే ఆ సభలకు ఆ శాఖ అధికారులు గైహాజర్ కావడంపై ప్రజల్లో అధికారులపై వ్యతిరేకత నెలకొంది.గ్రామాలలో

రెవెన్యూ సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు చెబుతూ ఉంటారు. అధికారులు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తారు కానీ ఆ గ్రామ సభలకు వారు రారు. పుల్లల చెరువు మండలం మానేపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. నిర్వహించిన గ్రామసభకు తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ అధికారులు డుమ్మ కొట్టారు. గ్రామాలలో రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించాలని సమాచారం ఇస్తారు కానీ నిర్వహించిన గ్రామ సభలకు మాత్రం రెవెన్యూ సిబ్బంది చాలా దూరంలోనే ఉన్నారు.పుల్లల చెరువు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పుల్లల చెరువు మండల కేంద్రములో తహశిల్దార్ ఆఫీస్ నీ తహశిల్దార్ చుట్టం చూపుగా చూసి వెళ్తున్నాడని ఆరోపణలు ప్రజల నుండీ గట్టిగానే వినపడుతున్నాయి.తన అత్తగారింటికి వచ్చి వెళుతున్నట్లు వెళుతున్నాడని, పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు నెలల నుండి వారానికి రెండు రోజులే వచ్చీ వెళ్తున్నాడనీ ఆరోపణలు లేకపోలేదు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలకు సైతం లెక్కచేయకుండా డుమ్మ కొడుతున్నాడు.

**కొరవడిన పర్యవేక్షణ ...:** ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కార్యాలయ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని, దురుసుగా ప్రవర్తిస్తున్న కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పెద్దఓబినేనిపల్లె సచివాలయానికి చేరిన విద్యుత్తు మోటర్

**పెన్ పవర్ వార్తతో పవర్ ఎఫెక్ట్**

**బెస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 26**

బెస్తవారిపేట మండలంలోని పెద్ద ఓబినేని పల్లె గ్రామం సచివాలయ లో గత ఏడాది క్రితం సచివాలయం పక్కన ఉన్న గ్రామపంచాయతీ బోరులో విద్యుత్ మోటర్ సక్రమంగా పనిచేయడం లేదని ఆ మోటార్ ని తీసివేసి కొత్త మోటర్ ను ఏర్పాటు చేశారు. పనిచేయని పాత మోటర్ ను గ్రామ సచివాలయ అధికారులు సచివాలయంలో భద్రపరచాల్సి ఉండగా ఆ మోటర్ ను పక్కన పడేశారు. ఆ మోటర్ ను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తీసుకువెళ్లి తన వ్యవసాయ పొలంలో నీ బోరులో బిగించుకొని తన పొలానికి నీరు పెట్టుకుంటున్నారు. విషయం తెలిసిన గ్రామస్తులు గత కొన్ని రోజులుగా విద్యుత్ మోటార్ విషయమై పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదులు చేస్తూ ఉన్నారు. వారు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో గత నెలలో పెన్ పవర్ దినపత్రిక జిల్లా టాబ్లాయిడ్ లో "పెద్ద ఓబినేనిపల్లి సచివాలయ పక్కన ఉన్న బోరు లోని పాత మోటర్ ఎక్కడ"అనే వార్త ప్రచురితమైంది. అప్పటినుండి పంచాయతీ సెక్రెటరీ, బేస్తవారిపేటఎంపీడీవో, మార్కాపురం డి ఎల్ పి ఓ దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. మార్కాపురం డి ఎల్ పి ఓ భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు మోటర్ తీసుకువెళ్లిన వ్యక్తిని గుర్తించి మోటార్ ను తన పొలంలోని బోరుబావి నుండి బయటికి తీసి సచివాలయానికి చేర్చినట్టు పెద్ద ఓబినేనిపల్లి పంచాయతీ సెక్రెటరీ జమాల్ తెలిపారు.


సచివాలయం పక్కన ఉన్న బోరులోని పాత మోటర్ ఎక్కడ..?



# 2 గంటలకే మూత

**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 25**




అంగన్వాడి కేంద్రాలు ఉదయం 9 గంటల నుండి 3 గంటల వరకు నిర్వహించాల్సిన సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్నారు. మండలంలోని గార్లదిన్నె గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం 2 గంటలకే మూత వేసి పిల్లలని ఇంటికి పంపించి సిబ్బంది కూడా వెళ్లిపోయినట్లు స్థానికులు తెలియచేసారు. అంగన్వాడి కేంద్రం రోజుల తరబడి తియ్యట్లేదని... పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుండడమే ఇందుకు నిదర్శనం అని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.సమయపాలన పాటించకుండా కేంద్రానికి ఎప్పుడు వస్తారో...ఎప్పుడు మూసేస్తారో తెలీదని...అంగన్వాడి కేంద్రంలో విధులు నిర్వహించాల్సి కార్యకర్త,ఆయా ఒక్కరూ కూడా సక్రమంగా కేంద్రంలో ఉండకుండా సొంత పనులకు అధిక ప్రాముఖ్యత ఇస్తూ పిల్లల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు భాషాపతి నాయుడు, కుందూరు కాశిరెడ్డి తెలియచేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలా సమయపాలన పాటించకుండా పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలనీ స్థానికులు కోరుతున్నారు.

# రేషన్ బియ్యం పై సబ్ కలెక్టర్ మెరుపు దాడి

**600బియ్యం బస్తాలు స్వాధీనం.**


**యర్రగొండపాలెం మండల కేంద్రంగా అక్రమ దందా.**

**(ఆర్ సిఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 26)**

యర్రగొండపాలెం మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ లో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్థావరంపై పక్కా సమాచారంతో శనివారం తెల్లవారుజామున మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ మెరుపు దాడి చేశారు. %జుఆ07ఊఔ% 6786 లారీలో 600 బస్తాల రేషన్ బియ్యం లోడ్ చేస్తుండగా వలపట్టి పట్టుకున్నారు.వెంటనే లారీని,రేషన్ బియ్యాన్ని వదిలేసి లారీ డ్రైవర్,అందులోని కూలీలు పారిపోయినట్లు సమాచారం అందుతోంది. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని దాదాపు అన్ని రేషన్ షాపుల పరిధిలో ఈ తరహా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న విషయం పలుమార్లు వెలుగులోకి వచ్చిన విషయం విధితమే. ఈ రేషన్ బియ్యం అక్రమార్కులపై పత్రికల్లోనూ వార్తలు వచ్చినా స్థానిక అధికారులు పౌరసరఫరాల శాఖ సిబ్బంది, గోదాము సిబ్బంది కుమ్మక్కై నాయకుల ఒత్తిడితో రేషన్ బియ్యం జిల్లాలు దాటి ఇతర రాష్ట్రాలకు పోతున్నా వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితి నెలకొంది. మండలాల్లోని కూటమికి చెందిన ముఖ్య నాయకులే దీని వెనుక ప్రధాన సూత్రధారులుగా ఉండడంతో ఈ అక్రమ దందా విచ్చలవిడిగా సాగుతున్నట్లు అధికార వర్గాలే చెబుతున్నాయి. ఫలితంగా పేదలకు అందాల్సిన బియ్యం పెత్తం దారుల పాలిట వరంగా మారుతున్నాయి. ప్రతినెలా రేషన్ బియ్యం తరలింపు నిత్య కృత్యంగా మారింది. రేషన్ బియ్యం పంపిణీ లోనే మాయాజాలం ప్రారంభం అవుతుండగా రాత్రి వేళల్లో రహస్య స్థావరాలకు తరలించి అక్రమార్కులు లక్షలు గడిస్తున్నారు. స్థానిక అధికారులను ప్రలోభాలకు గురిచేసి నాయకులు ఈ దందాకు తెర తీశారని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు. యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండల కేంద్రాల్లో ఈ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ఇటీవల కాలంలో మార్కాపురం సబ్ కలెక్టర్ ఈ అక్రమ వ్యాపారంపై ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమార్కుల పాలిట సింహ స్వప్నంలా మారాడు. పేదల బియ్యం జిల్లాలు దాటి తరలిపోతున్నట్లు గుర్తించి ప్రత్యేకమైన ప్రణాళికతో, పక్కా సమాచారంతో మెరుపుదాడులు చేస్తూ రేషన్ బియ్యం అక్రమ తరలింపును అడ్డుకుంటున్నాడు. మరి ఈ విషయం స్థానికంగా ఉన్న అధికారులకు తెలిసి తెలియనట్లు మౌనంగా ఉన్నారా లేక వారి పాత్ర ఉందా అనే అంశంపై కలెక్టర్ ఆరా తీస్తున్నట్టు తెలిసింది. రాజకీయ నేతలకు తోడు అధికారుల ప్రమేయం ఉండి ఉండవచ్చునే కోణంలోనూ విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. మరి ఈ అక్రమ దందా ఇకనైనా ఆగుతుందా లేక మరింత జోరుగా సాగుతుందా అనే చర్చలు జరుగుతున్నాయి. ప్రతీ నెలా జరుగుతున్న ఈ అక్రమ దందాకు చరమ గీతం పాడాలని పేదలు కోరుతున్నారు.










**ఎమ్మెల్యే చంద్రశేఖర్ చెప్పిన మాటలు నిజమవుతున్నాయా.?**

ఇటీవల కాలకాలంలో స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కూటమి ప్రభుత్వ నాయకులు అక్రమ రేషన్ దందాకు పాల్పడుతున్నారని రేషన్ బియ్యం వ్యాపారంలో ఆ పార్టీ వాళ్ళ మద్యే జగడం జరగడం నిజం కాదా అంటూ ప్రశ్నించిన నేపథ్యంలో వరసగా రెండు లారీలలో 1200 లబస్తాలు రేషన్ బియ్యం దొరకడం చర్చానియాంశంగా మారింది. ఏకంగా సబ్ కలెక్టర్ ఈ రెండుదాడులలో పాల్గొని బారి మమొత్తంలో రేషన్ బియ్యం పట్టుకోవడంతో రేషన్ గొడం సబందీత అధికారులైన డిటి, ఎన్ఫోర్స్ మెంట్ డిటి అధికారుల నిర్లక్ష్యం లాలూచితనం బహిర్గతం అవుతుంది.

# పొదిలి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా మెహరున్నిసా





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 26**

పొదిలి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా షేక్ మెహరున్నీసా ఎన్నికయ్యారు శనివారం నాడు పొదిలిలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం రమణమ్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది అనంతరం నూతన కమిటీని మహిళా సమాఖ్య సభ్యులు ఎన్నుకున్నారు మండల సమాఖ్య అధ్యక్షురాలుగా షేక్ మెహ రున్నిసా, ఉపాధ్యక్షురాలుగా యు లక్ష్మి, కార్యదర్శిగా ఎం అరుణ, ఉప కార్యదర్శిగా కె వీరనారాయణమ్మ, కోశాధికారిగా పి సులోచనలను ఎన్నుకున్నారు ఈ సమావేశంలో ఏపీఎం కే గోపాలకృష్ణ, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, అకౌంటెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ముందర పొట్టెమ్మ, గంగమ్మ, తల్లి తిరునాళ్ళు





**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 26**

కావలి రూరల్ మండల పరిధిలోని అన్నగారి పాలెం పంచాయితీ నడింపల్లి గ్రామంలో మంగళ అడవిలో వెలసియున్న అమ్మలను కన్నా అమ్మ ముందర పొట్టెమ్మ తల్లి, మరియు గంగమ్మ తల్లి, తిరునాళ్ళు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ముందర పొట్టెమ్మ, గంగమ్మ, అమ్మవార్ల తిరునాళ్లకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని వారి మొక్కులు తీర్చుకుంటారు. ఇప్పటికే విద్యుత్ దీపాలతో అమ్మవారి దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. అంతేకాకుండా ఈ మూడు రోజులపాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొదటగా అమ్మవారిని ఒట్టూరు గ్రామస్తులు రకరకాల పూలతో అందంగా అలంకరించి పసుపు, కుంకుమ, చీర, తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి అనేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి తిరునాళ్ల తిలకించేందుకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, మరియు భక్తులు పాల్గొన్నారు.

## జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ వైజ్ఞానిక అంశాలపై అవగాహనా సదస్సు

**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 26**

కావలి పట్టణం లోని పాతవూరులో ఉన్న రత్నం హైస్కూల్లో 8,9,10 తరగతుల విద్యార్థులకు శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వివిధ వైజ్ఞానిక అంశాలపై అవగాహనా సదస్సు జేవీవీ కోశాధికారి సుబ్బరాయశర్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థుల వికాసంపై మీడియా ప్రభావం, భావిపౌరుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కొరకు దోహదపడే అంశాలు,పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల బాధ్యత, అనే అంశాలపై కార్యవర్గ సభ్యురాలు సి. శారద, కల్లయ్య , జానకిరామ్ , హరినారపరెడ్డి, మాట్లాడుతూ కౌమారదశలో విద్యార్థులు విద్యతోపాటు,వినయం, వివేకం, సంపూర్ణ వికాసం పొందాలని, తరగతి పుస్తకాలపై మాత్రమే ఆధారపడక గ్రంథాలయాలకు వెళ్లి విజ్ఞానం ఆర్జించాలని సమాజంలో జరుగుతున్న మార్పులు పరిస్థితులను తెలుసుకోవాలని టీవీ ఛానల్స్ సామాజిక మీడియాల్లో మంచిని మాత్రం గ్రహించి వికాసం పొందాలని సంపూర్ణ వ్యక్తులుగా భావిభారత ఉత్తమపౌరులుగా ఎదగాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ప్రత్యేకదినోత్సవాలలో మొక్కలను నాటి పెంచాలని అన్నారు. పోటీప్రపంచంలో ముందుకుపోయే క్రమంలో మంచి చెడులను గమనించి ఎదగాలన్నారు స్నేహితులను ఎంచుకోవడంలో వ్యక్తిత్వ వికాసం పెంపొందించు కోవాలని తెలిపారు. లక్ష్యం ఏర్పరచుకుని గమ్యసాధనలో చిత్తశుద్ధితో ప్రయత్నించాలని పర్యావరణ ప్రాధాన్యతలో నేపాల్ చక్కటి సిద్ధాంతాలు ఆచరణలో ట్రాఫిక్ సూత్రాలను పాటిస్తారని విద్యార్థులకు ఈ అవగాహనా సదస్సులో వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, గాదంశెట్టి హరనాథ్,.రత్నం హైస్కూలు హెడ్ మాస్టర్ సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మంచి తీర్పు ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకుంటాను

## రికార్డు స్థాయి మెజార్టీయే కాదు, సభ్యత్వాల్లోనూ సత్తా చాటుదాం ఎమ్మెల్యే కావ్య

## లక్ష రూపాయలు చెల్లించి జీవిత కాల సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే







**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 26**

కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి మంచి తీర్పు ఇచ్చిన కావలి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తెలిపారు. శనివారం కావలి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీద రవిచంద్ర యాదవ్ విచ్చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ చెరొక లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యత్వాలను తీసుకున్నారు. టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు కోట రమేష్, సీనియర్ టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, సింగం శెట్టి పద్మావతి శ్రీదేవి లక్ష రూపాయలు చెల్లించి జీవితకాల సభ్యత్వాలను తీసుకున్నారు. అనంతరం బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ సాధించామని, అలాగే సభ్యత్వాల్లో కూడా జిల్లాలో అగ్రగామిగా నిలిచి సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. మన మీద బాధ్యత పెరిగిందని, ప్రతి ఒక్కరికీ అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఐదేళ్లపాటు నియోజకవర్గంలో విధ్వంసం జరిగే అభివృద్ధికి దూరంగా ఉండిపోయిందన్నారు. కావలి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి దృఢ నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఇద్దరం కలిసి నియోజకవర్గానికి ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి కావలిని కనకపట్నం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి తో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వం తెచ్చిన ఏ పథకం వైసీపీ ప్రభుత్వంలో పూర్తి కాలేదని తెలిపారు. నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి లభించేలా చూస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ అరాచక విధ్వంస పాలనకు చరమగీతం పాడింది పార్టీ కార్యకర్తలేనని కొనియాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు లాంచనంగా ప్రారంభించడం జరిగిందని, అలాగే కావలి లో తెలుగు తమ్ముళ్ల అనందోత్సాహల మధ్య ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యకర్తలకు కొదవ లేని పార్టీ తెలుగుదేశం పార్టీ అని, నిరంతరం ప్రజాసేవకు నిమగ్నమైన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. కార్యకర్తల చొరవ, శ్రద్ధ, వారి కష్టం, వారి కఠోర శ్రమతో రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రబాబు ప్రభుత్వం రావడం జరిగిందన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ఎల్లప్పుడూ కాపాడుకుంటానని తెలిపారు. కార్యకర్తల సంక్షేమం కోసం జనవరి నుండి ప్రత్యేక ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు 5 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని, మట్టి ఖర్చుల కింద రూ. 10 వేలు అందజేయబడుతుందని తెలిపారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యకర్తలకు ఒక వరం లాంటిదని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు సభ్యత్వం లభించేలా నాయకులు చూడాలని అన్నారు. బీద రవిచంద్ర సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. లక్షకు పైచిలుకు సభ్యత్వాలు చేసి అగ్రగామిగా నిలుద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

## 25% శాతం రాయితీతో రైతులకు శనగ విత్తనాలు పంపిణి





**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 26**

రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనాల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణ కిషోర్ రైతులకు శనగ విత్తనాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ లో గిద్దలూరు నియోజకవర్గంలో రైతులు అత్యధికంగా శనగ పంటలు వేస్తుండటంతో వారి ఆవశ్యకత ను గుర్తించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు ఎటువంటి కొరత లేకుండా శనగ విత్తనాలు అందుబాటులో కి తెచ్చారన్నారు.. నియోజకవర్గంలో 6800 క్వింటాల శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని 25% శాతం రాయితీతో వ్యవసాయశాఖ అధికారులు అన్నీ మండల కేంద్రాల్లో పంపిణి చేస్తారన్నారు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ బాలాజీ నాయక్, మండలవ్యవసాయాధికారి భాస్కరరెడ్డి మండల ఏపీఓ లు, గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచారామాల సందర్శనకు ప్రత్యేక బస్సులు

## పొదిలి ఆర్టీసీ డి ఎం సుందర రావు వెల్లడి

**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 26**

కార్తీక మాసం సందర్భంగా పంచరామాల తోపాటు పలు పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు తమ డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ జే సుందర రావు చెప్పారు శనివారం నాడు ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు పంచ రామాలయం అమరారామం, సోమారామం, క్షీరారామం, దాక్షారామం, కుమారారామం లాంటి పంచరామాలైన పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు భక్తుల సౌకర్యార్థం తమ డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు ఆయా ప్రత్యేక బస్సులు కార్తీక మాసంలో ప్రతి ఆదివారం రాత్రి 10 గంటలకు పొదిలి డిపో నుండి బయలుదేరి మంగళవారం ఉదయం 6 గంటలకు తిరిగి పొదిలికి ప్రత్యేక బస్సులు చేరుకుంటాయని వివరించారు ఆయా పుణ్యక్షేత్రాల సందర్శించేందుకు ఎక్స్ప్రెస్ చార్జి ఒక్కొక్కరికి 1700 రూపాయలు,, అదేవిధంగా సూపర్ లగ్జరీ బస్సు చార్జీ 2200 గా నిర్ణయించడమైనది అన్నారు అలాగే ఆయా పుణ్యక్షేత్రాల సందర్శనార్థం తాము ఆర్టీసీ సిబ్బందితో ప్రత్యేకమైన టీం ఏర్పాటు చేసి, ప్రజల వద్దకు వెళ్లి పుణ్యక్షేత్రాల సందర్శన కోసం ఆసక్తి చూపించే భక్తుల వద్దకు వెళ్లి అందుకు సంబంధించిన టికెట్లను బుక్ చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా పిల్లలు, భక్తుల కోసం మహానంది, యాగంటి, అహోబిలం, బ్రహ్మంగారి మఠం, ఓంకారం, భైరవకోన తదితర పుణ్యక్షేత్రాలకు కూడా తమ డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని డిపో మేనేజర్ సుందర రావు తెలిపారు ఈ పుణ్యక్షేత్రాల సందర్శన కోసం ఆసక్తి చూపించే విద్యార్థులకు వారి ప్రయాణపు టిక్కెట్టు లో 10 శాతం రాయితీ కల్పిస్తున్నామని డిఎం సుందర రావు చెప్పారు తమ డిపో నుండి ఈ సౌకర్యాన్ని మొట్టమొదటిసారిగా ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు



ఇందుకోసం తాను ప్రత్యేకంగా కృషి చేసి ఉన్నత అధికారుల అనుమతిని పొందడం జరిగిందని డిఎం సుందర రావు చెప్పారు అయితే పది శాతం రాయితీ పొందేందుకు విద్యార్థులు ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల కు చెందిన వారై ఉండాలని డిఎం చెప్పారు పుణ్యక్షేత్రాల సందర్శన కోసం తమ డిపో నుండి ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక బస్సుల సౌకర్యం కార్తీక మాసం ప్రారంభం రోజు అయిన వచ్చేనెల రెండవ తేదీ నుండి డిసెంబర్ మాసం వరకు ఉంటుందన్నారు అందువల్ల భక్తులు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని డిపో మేనేజర్ సుందర రావు కోరారు సమావేశంలో ట్రాఫిక్ విభాగపు అసిస్టెంట్ డిపో మేనేజర్ ఎం ధనలక్ష్మి కూడా పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి స్పష్టం



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 26**

రైతు సంక్షేమానికి రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి చెప్పారు శనివారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలో రైతులకు వ్యవసాయ స్ప్రిమ్ కర్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగు దేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి చెప్పారు గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రైతులు పలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది అన్నారు.

భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతులు వ్యవసాయపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వచ్చిందన్నారు అయితే రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ, వారికి అవసరమైన విధంగా సహాయపడుతుందని మంత్రి చెప్పారు గత వైసిపి ప్రభుత్వం లో మరిపూడి మండలం లో జరిగిన ఉపాధి హామీ పనులు లోపభూయిష్టంగా జరిగాయని మంత్రి ఆరోపించారు ఉపాధి హామీ పనులు సక్రమంగా చేయకుండా ప్రభుత్వ నిధులను కొల్లగొట్టారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శించారు గత జగన్ ప్రభుత్వంలో రైతులకు విలువ లేకుండా పోయిందని, ఆ ప్రభుత్వ నేతలు రైతుల పట్ల నిర్లక్ష్య భావాన్ని అవలంబించారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఆక్షేపించారు తమ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు.

# సేవా భావం ఎంతో గొప్పది

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 26**

సేవా భావం అన్నింటికన్నా ఎంతో గొప్పదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ చెప్పారు శనివారం నాడు పొదిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో హబీబుల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు గొడుగులు, చాపలు, ప్లాస్టిక్ బాక్సులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భాస్కర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం హబీబుల్లా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతైనా ప్రశంసనీయమని కొనియాడారు సమాజంలోని ధనవంతులు ఇటువంటి సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకోవాలని భాస్కర్ సూచించారు హబీబుల్లా బేగ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కరిముల్లా బేగ్ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు ఎంతో కొంత సాయపడా లన్న సంకల్పంతో తమ సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శోభన్ బాబు, పొదిలి మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాసులు, పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ జే సుందర రావు, మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, ప్రముఖ న్యాయవాది షేక్ షబ్బీర్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునీల్ గుప్తా, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరిమున్ బి, స్టేట్ బ్యాంక్ మేనేజర్ సాహు, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, రిటైర్డ్ ఎంఈఓ కే ఎలమందరెడ్డి, ఎం సి హెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# ఒట్టూరు మోడల్ స్కూల్‌కు బస్సును పునరుద్ధించాలి

## ఆర్టీసీ ట్రాఫిక్ కంట్రోల్ అధికారి రామకృష్ణ కి వినతి పత్రం ఇస్తున్న తల్లిదండ్రులు



**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 26**

ఒట్టూరు మోడల్ స్కూలుకు బస్సును పునరుద్ధరించాలని కోరుతూ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు కావలి ఆర్టీసీ ట్రాఫిక్ కంట్రోల్ అధికారి రామకృష్ణ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గత 15 రోజులుగా ఉట్టూరు మోడల్ స్కూలుకు బస్సు లేకపోవడం వల్ల విద్యార్థులు ఆటోల్లో వెళ్తున్నారు అని దానివల్ల విద్యార్థులకు ఆటో చార్జీలు భారంగా మారయన్నారు. సంవత్సరం బస్సు పాస్ లు ఉన్న కూడా బస్సులు లేకపోవడం వల్ల ఆటోలకు చార్జీలు చెల్లించి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. సుమారు 150 రూపాయలు ఒక రోజుకి ఇద్దరు విద్యార్థులకు ఖర్చువుతుంది. ఆ స్కూల్లో చదివే విద్యార్థులు అందరూ దాదాపు పేద విద్యార్థులే అని వారికి ఈ చార్జీలు పెను భారంగా మారాయని తెలిపారు. ఒక వారం రోజులకే వెయ్యి రూపాయలు దాటుతున్న పరిస్థితి ఉంది అని అంతేకాక ఆటోల్లో కిక్కిరిసి వెళ్ళవలసి వస్తుందని సాయంత్రానికి విద్యార్థులు దుమ్ముకొట్టుకుపోయి ఇళ్లకు వస్తున్నారన్నారు. ఆటో ప్రయాణం కూడా విద్యార్థులకు అంత సురక్షితం కాదు అని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఈ పరిస్థితుల్లో తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు ఒట్టురు మోడల్ స్కూలుకు మరొక రూటు నుండి బస్సును నడిపి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కరవది భాస్కర్, ఎస్కే. ఖాదర్ బాషా, సిహెచ్. ప్రవీణ్, టి. రవి, వి. నరసింహారావు, ఎస్.కె. నాయబ్, ఎన్. చంద్ర, ఎస్. కే. ఇజహర్, జంపాణి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి శాశ్వత సభ్యత్వాలు స్వీకరణ

## పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 26:**
కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం పండుగ వాతావరణం లో ప్రారంభించారు. ముందుగా పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిడి వెంకటేశ్వర్లు లక్ష రూపాయలు తో పార్టీ శాశ్వత సభ్యత్వ కార్డును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదగా స్వీకరించారు. కందుకూరు మండలం కొొండముడుసుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పొడపాటి మల్లికార్జున, కాకుమని బసవేశ్వరరావు లక్ష రూపాయలతో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు కార్డును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, పార్టీ మీద అభిమానంతో శాశ్వత సభ్యత్వం స్వీకరించిన ముగ్గురిని ఎమ్మెల్యే అభినందించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొొండయ్య, బెజవాడ ప్రసాద్, గడ్డం మాలకొొండయ్య, పొడపాటి మహేష్, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, షేక్ మున్న, షేక్ సలాం, మాదాల మల్యాద్రి, కొమ్మి ప్రవీణ్, మురారి శెట్టి సుధీర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాలు ప్రారంభం

కొమరోలు పట్టణంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి.

అన్ని గ్రామాలలో సభ్యత నమోదు కార్యక్రమాలు ప్రారంభం.

ఈనెల 26 నుంచి నవంబర్ 1 వరకు సభ్యత నమోదు కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

వంద రూపాయలు సభ్యత్వ రుసుము చెల్లించిన కార్యకర్తలకు ఐదు లక్షల మేర ప్రమాద భీమా సౌకర్యం.

ఉత్సాహంగా ప్రజలు టిడిపి సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొనాలి.

మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి.



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 26**
తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు శనివారం కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. ఆ సందర్భంగా కొమరోలు లోని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు .ఆ కార్యక్రమానికి ముత్తుముల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు .ఆ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టిందని అన్నారు .అందులో భాగంగా కొమరోలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సభ్యత నమోదు కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్న అన్నారు. ఆన్లైన్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టి కార్యకర్తల ఫోన్ ద్వారానే వారికి సభ్యత్వం కల్పించాలని ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులను కోరారు. టిడిపి కార్యకర్తలు సభ్యత్వం కోసం 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ఆ మేరకు తెలుగుదేశం పార్టీ వారికి ఐదు లక్షల రూపాయల మేర ప్రమాద బీమా సౌకర్యం కల్పించిందని చెప్పారు. ప్రమాద బీమా కాల పరిమితి రెండు సంవత్సరాలు పాటు ఉంటుందని ఆయన పేర్కొన్నారు .గతంలో ప్రమాద బీమా కేవలం రెండు లక్షల రూపాయలు మాత్రమే ఉండేదని అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,పార్టీ అధ్యక్షులు సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయలకు పెంచారని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముకగా భావించి వారికి బీమా సౌకర్యం కల్పిస్తున్నారని ఆయన చెప్పారు .కావున కార్యకర్తలు అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ కార్యక్రమంలో కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని తెలుగుదేశం పార్టీ నాయకులు పులకుర్తి వెంకటేశ్వర్లు, నరసింహులు, మల్లికార్జున్ రెడ్డి, ఖాజావలి ,గణేశా వలి, బిన్నీ భాష, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 26**
అక్రమంగా మద్యం బాటిళ్లు తీసుకెళ్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ రాజ్ కుమార్ తెలియచేశారు.శుక్రవారం తమకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు.కొనకనమిట్ల బెల్ట్ షాప్ నుండి వద్దిమడుగు తరలిస్తున్న సమయంలో కొనకనమిట్ల బస్టాండ్ ఆవరణలో ఒక వ్యక్తి వద్ద 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్.ఐ రాజ్ కుమార్ హెచ్చరించారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ ఆవుల మాధవరావు





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 26**
ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. మండలంలోని కోవూరు గ్రామంలోని అన్ని వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబల్లే అవకాశం ఉన్నందున గ్రామంలోని అన్ని వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇళ్లల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని, గ్రామపంచాయతీకి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన రాజుపాలెం హై స్కూల్ విద్యార్థిని షేక్ సమీరున్.

రాష్ట్రస్థాయి హై జంపు పోటీలకు ఎంపికైన సమీరున్

-రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు రాజుపాలెం హై స్కూల్ నుంచి ఎంపికైన రెండవ విద్యార్థిని.

సమీరున్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించిన ఆ పాఠశాల హెడ్మాస్టర్ జీవి చంద్రశేఖర్ ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు.

క్రీడలలో విద్యార్థులను తీర్చి దిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ పరిమళను అభినందించిన హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు.



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 26**
కొమరోలు మండలం రాజుపాలెంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న షేక్ సమీరున్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి చంద్రశేఖర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ సమీరున్ ను అభినందించారు. కందుకూరులోని టీ ఆర్ ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 25వ తేదీన అండర్ 14 అండర్ 17 విభాగాల క్రీడాకారులకు జిల్లాస్థాయి క్రీడలు నిర్వహించారు. సదరు క్రీడలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు .వారిలో కొమరోలు మండలం రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఎనిమిదవ చదువుతున్న షేక్ సమీరున్ రాష్ట్రస్థాయి హై జంప్ పోటీలకు ఎంపిక అయింది. రాజుపాలెం హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విషయం పాఠకులకు విదితమే. కాగా అదే పాఠశాలకు చెందిన షేక్ షమీరున్ రాష్ట్రస్థాయి హై జంప్ పోటీలకు ఎంపిక కావడంతో ఆ పాఠశాలలో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి .ఆ మేరకు శనివారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో రాష్ట్రస్థాయి హైజంప్ పోటీలకు ఎంపికైన సమీరున్ ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయినులు,ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు. విద్యార్థులకు క్రీడారంగంలో మంచి శిక్షణ ఇచ్చి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి పరిమళను హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు .ఒకే ఏడాది రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావటం ఎంతో గర్వకారణంగా ఉందని హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు పేర్కొంటూ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు క్రీడలలో మంచి ప్రతిభ కనపరచి పాఠశాలకు ,రాజుపాలెం గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని వారు ఆకాంక్షిస్తూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## నూతన అర్చక పురోహిత సంఘానికి అభినందనలు

### రాధాకృష్ణమాచార్యులు

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 26**



నూతన అర్చక పురోహిత కమిటీ అద్యక్షులుగా ప్రము ఖ అధ్యాత్మికవేత్త, ప్రవచన కర్త, పురోహితులు వాకాణి శేషాచార్యులు ని ఉపాద్య క్షునిగా సోలా రాజశేఖర్ (రాజా)ను, ప్రధాన కార్యదర్శిగా గణపతిరాజు నాగరాజు ను, సంయుక్త కార్యదర్శిగా హేమంత్ కుమార్ ను, కోశాధికారి గా పిన్నమరాజు వేణు గోపాల్ ను,ఏకగ్రీవంగా ఎన్ను కోవ టం శుభ పరిణామమని ప్రముఖ ఆర్.ఎం.పి, బ్రాహ్మణ నాయకులు నారాయణం రాధాకృష్ణ మాచార్యులు శనివారం ఒకప్రకటనలో అభినందనలు తెలయజేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన శేషా చార్యులు నాయకత్వం లో సంఘం క్రమ శిక్షణతో దినదినాభి వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో కలెక్టర్ సమీక్ష




**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 26**
అపార్ ( ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్; అకౌంట్ రిజిస్ట్రీ) ఐ.డి. రూపకల్పన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు.ఈ విషయమై శనివారం మండల విద్యాధికారులు, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్ళతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అపార్ ఐ.డీ. జనరేషన్ పురోగతిపై కలెక్టర్ ఈ సందర్భంగా సమీక్షించారు. అడ్మినిస్ట్రేషన్ రిజిస్టర్,ఆధార్ కార్డు,;యుడైస్ లలో విద్యార్థి పేరు, పుట్టిన తేదీ వివరాలు; సరిపోలినట్లయితే వారికి వెంటనే అపార్ ఐ.డి.;జనరేట్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన డేటా మేనేజ్మెంట్ కోసం అపార్ ఐ.డీ. రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని,రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విధానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అపార్ ఐ.డి. జనరేట్ ప్రక్రియ అని వేగవంతం చేయాలని అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. కాగా యుడైస్ లాగిన్ ఎం.ఈ.ఓ.ల ఆధ్వర్యంలో ఉన్నదని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లాగిన్ ఇస్తే కొంత వెసులుబాటు ఉంటుందని ఈ సందర్భంగా పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అదేవిధంగా విద్యార్థుల పేర్లలో మార్పులు, పుట్టిన తేదీలో తప్పులను సరిచేయడానికి ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ లాగిన్ విషయమై విద్యాశాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీకి లేఖ రాస్తానని చెప్పారు. నవంబరు 14వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే పాఠశాలల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఏ.కిరణ్ కుమార్, డిప్యూటీ డి.ఇ.ఓ.లు సామా సుబ్బారావు, చంద్రమౌళీశ్వరరావు, ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, సమగ్ర శిక్ష అభియాన్ ఏ.ఎం.ఓ. రమేష్, డి.సి.ఇ.బి. కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చాటడంగర్వకారణంగా ఉంది.

: షూటింగ్ బాల్ అసోసియే షన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు, ప్రేమ హాస్పిటల్ అధినేత డాక్ట ర్ ఇస్త్రర్ల బాబూరావు

: డాక్టర్ ఇస్త్రర్ల బాబూరావు ఆధ్వర్యంలో, షూటింగ్ బాల్ ఐదో సారి ఘన విజయం.

: హర్షం వ్యక్తం చేసి, విజేతలై న జట్టు విద్యార్థులను అభినం దించిన డాక్టర్ బాబూరావు

**చీరాల, అక్టోబర్ 26,పెన్ పవర్**
రాష్ట్రస్థాయి పోటీలలో 15 జిల్లాలపై పోటీపడి, మన బాపట్ల జిల్లా విద్యార్థుల జట్టు ప్రతిభ చాటడం తనకి ఎంతో గర్వకారణంగా ఉందని, షూ టింగ్ బాల్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు, చీరా ల ప్రేమ హాస్పిటల్ అధినేత డా క్టర్ ఇస్త్రర్ల బాబూరావు ఆనం దం వ్యక్తంచేశారు. అనంతపు రంలోని శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీ డియం హైస్కూల్ నందు, ఈ నెల 19, 20, 21 తేదీలలో, 43 వ సీనియర్ బాల బాలికల, రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల నుండి బాల బాలికల జట్లు పాల్గొన గా, బాపట్లజిల్లా, విశాఖపట్నం జిల్లా జట్టుపై 3-0 తేడాతో విజ యం సాధించి, 3వ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు.ఈ సందర్భంగా, చీరాల ప్రేమ హార్ట్ హాస్పటల్ నందు,జరిగిన అభి నందన సభలో,హాస్పిటల్ అధి నేత,షూటింగ్ బాల్ అసోసియే షన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇస్త్రర్ల. బాబూరావు మా ట్లాడుతూ,బాపట్లజిల్లా షూటిం గ్ బాల్ అసోసియేషన్ పదవి చేపట్టినప్పటినుండి,ఇది ఐదవ విజయం అని, తనకు ఎంతో గర్వంగా ఉందని, గెలుపొందిన విద్యార్థులను అభినందించా రు. ఈ విజయానికి కారకులై న కోచ్ లు తుమ్మ. శ్రీనివాస్ రెడ్డి, తుమ్మ. బుచ్చిరెడ్డి, బాప ట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి. సురేంద్ర లను అభినందించా రు. గెలుపొందిన జట్టు లోని విద్యార్థులు అనిల్, శివ, వినయ్, కార్తీక్, ఆనంద్, రామ్ చైతన్య అనిల్ కుమార్, రాజశే ఖర్,శ్రీరామ్, రామ్ చరణ్, ము రళి,చార్లెస్ లను డాక్టర్ బాబూ రావు అభినందించారు.శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని, తన వం తు సాయం క్రీడలకు,



ఎప్పు డూ ఉంటుందని డాక్టర్ ఇస్త్రర్ల. బాబూరావు తెలియజేశారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 26**

గిద్దలూరు మండలంలోని పొదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లో గల 10.వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు అవసరమైన మోడల్ టెక్ట్ పేపర్ బుక్స్ ను పొదిలికొండ పల్లి గ్రామానికి చెందిన చేరెడ్డి సిద్ధమ్మ తన భర్త చేరెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం తమ సొంత నిధులు ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వరలక్ష్మమ్మ అధ్యక్షతన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత సిద్ధమ్మ మాట్లాడుతూ విద్యార్థులు మోడల్ టెక్ట్ పేపర్ బుక్స్ ను సద్వినియోగ పరుచుకొని బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష్య సాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వరలక్ష్మమ్మ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది డాక్టర్ మొగ్రి పిచ్చయ్య, ధనార్జున రెడ్డి, బాలసుందరం తదతరులు పాల్గొని దాతను అభినందించారు.

# ఎరువులు, పురుగు మందుల దుకాణాల తనిఖీ





**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 26**

గిద్దలూరు లోని ఎరువులు ,పురుగు మందులు దుకాణాలను మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు . తనిఖీ లో స్టాక్ రిజిస్టర్ లు, బిల్ బుక్స్, ఇన్వాయిస్లు, లైసెన్స్ లు, గోడౌన్ లను పరిశీలించారు. దుకాణ యజమానులు కు స్టాక్ బోర్డుల లో స్టాక్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. కొత్త స్టాక్ వచ్చినప్పుడు మండల వ్యవసాయాధికారి కి తెలియజేయాలని సూచించారు. ఎక్కడైనా బిల్లులు, ప్రిన్సిపల్ సర్టిఫికేట్ లు లేకుండా అమ్మకాలు జరిపిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎరువులు ఎం ఆర్ పి ధరలు కన్నా ఎక్కువ అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

*మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు*




**తొట్టంబేడు - పెన్‌పవర్, అక్టోబర్ 26**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 2024ఌ2026 వరకు శాశ్వత సభ్యత్వం లక్షరూపాయలు, క్రియాశీలక సభ్యత్వం 100 రూపాయలు చెల్లించి ఆన్ లైన్ ద్వారా, మొబైల్ ఫోన్ ద్వారా,కంప్యూటర్ నుంచి వాట్సప్ ద్వారా, టెలిగ్రామ్ ద్వారా లింకు చేసుకుని ఆన్ లైన్ లోనే తీసుకోవచ్చు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చు. పార్టీకి విరాళాలు కూడా అందించవచ్చు. ఈ సభ్యత్వాన్ని తీసుకున్నవారికి ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు గతంలో రెండు లక్షల వరకు ఉండేది ఇప్పుడు ఐదు లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. మండలంలో సభ్యత్వం చేసుకోవడానికి పంచాయితీలకు ఒక షెడ్యూలు ప్రకారం టీం ను ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచి, ఇబ్బందులు ఏమైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు తెలియజేస్తూ ఆయా గ్రామాల్లో యువత కూడా అందుబాటులో ఉంటారని వారికి కూడా తెలియజేసి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు.

# ఆపద్బంధు సర్వీస్ సొసైటీ, మన ఆపద్బాంధ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం







**పెద్ద దోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 26**

ఆపద్బంధు సర్వీస్ సొసైటీ, రక్తదాన శిబిరాన్ని పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు శనివారం ప్రారంభించారు స్థానిక శ్రీశైలం వెళ్లే రహదారిలో ఆపద్బంధు సర్వీస్ సొసైటీ మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ ఫౌండర్ మరియు ప్రభుత్వ వైద్యులు సాయి కిరణ్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు, పెద్ద దోర్నాల భారతి సిమెంట్ జయ గోవర్ధన ట్రేడర్స్ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు సాయికిరణ్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వలన తమ చారిటీ ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింత స్త్రీలకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, ప్రాణ అపాయ స్థితిలో ఉన్నవారికి అత్యవసర సేవలు అందిస్తూ తమవంతుగా సహకరిస్తున్నామన్నారు, ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేసినట్లయితే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు, ఈ రక్తదాన శిబిర నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు, రక్తదాన శిబిరంలో పెద్దదోర్నాల పరిసర ప్రాంత యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యులు సాయికిరణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపద్బంధు సర్వీసెస్ సొసైటీ, మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ నిర్వాహకులు, సాయి కిరణ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు, షేక్షావలి, దగ్గుల శివ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న నందమూరి రామకృష్ణ





**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబర్ 26**



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి నందమూరి రామకృష్ణ ఇచ్చేశారు. వారికి దేవస్థానం ఏఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి చిత్రపటాన్ని,తీర్థప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం తెదేపా పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్ నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెంచయ్య నాయుడు,చిట్లత్తూరు బాలాజీ రెడ్డి, ఐ టిడిపి షేక్ ఖాధర్, జయప్రకాష్ రెడ్డి, అద్దంకి కిట్టు,గుత్తా విజయ్ నాయుడు, ఆలయ సూపర్డెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ ఏపీఆర్ఓ రాజేష్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా పేరును శవాల రాజకీయాల పార్టీగా మార్చుకోండి...!

**-తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు నందం సుబ్బయ్య.**



**శ్రీకాళహస్తి - పెన్‌పవర్, అక్టోబర్ 26**

"వైసీపీ హయాంలో స్వర్ణముఖినది నుంచి నిత్యం వందలాది లారీల ఇసుక ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకున్నారు. ఆ సమయంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయి. అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధు కుటుంబ సభ్యులే అక్రమ ఇసుక వ్యాపారం చేసి రూ.కోట్లు సంపాదించారు. అధికారం పోయాక శవ ,రాజకీయాలు చేస్తున్నారు. మీ శవ రాజకీయాలు జనం నమ్మే స్థితిలో లేరు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏది జరిగినా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి అంటగట్టడం బాధాకరం. వైసీపీ నేతలు శవ రాజకీయాలు మానుకోక పోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు" అని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు నందం సుబ్బయ్య అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి మండలం దొమ్మరపాళెం వద్ద ఈ నెల 23వ తేదీ బుధవారం రాత్రి ఇసుక ట్రాక్టరు ఢీకొని... తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామానికి చెందిన కంచి రాజేంద్ర, ఆయన కుమారుడు చైతన్య దుర్మరణం చెందితే... ఈ దుర్ఘటనకు వైసీపీ నేతలు ఎమ్మెల్యేను బాధ్యుని చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ దుర్ఘటన పట్ల తెలుగుదేశం పార్టీ చింతిస్తోందన్నారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పరామర్శించి రూ.50వేలు ఆర్థిక సాయం చేశారన్నారు. అంతేగాకుండా బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి పరిహారం, ఎకరా భూమి ఇచ్చేటట్లు, పిల్లలను చదివించే భాధ్యత తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారని సుబ్బయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. దొమ్మరపాళెం వద్ద ప్రమాదానికి కారణమైన ట్రాక్టరు వైసీపీ వారిదేనన్నారు. ఈ విషయం వారు తెలుసుకోవాలని సుబ్బయ్య హితవు పలికారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యానికి మారుపేరైన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి నేడు నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో ఇసుక ట్రాక్టర్లతో ఎన్ని ప్రమాదాలు జరిగాయో ఆయనకు తెలియదా అని లక్కమనేని మధు ప్రశ్నించారు. దొమ్మరపాళెం, తొట్టంబేడు, శ్రీకాళహస్తిలో బియ్యపు మధు అనుచరులు చేసిన హత్యలు గురించి అందరికీ తెలుసన్నారు. అలాంటి వ్యక్తి నేడు బొజ్జల కుటుంబంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. దశాబ్ద కాలం కిందట ఏర్పేడు పోలీసు స్టేషన్ వద్ద జరిగిన ప్రమాదాన్ని కూడా ప్రస్తుత ఎమ్మెల్యే భాధ్యుడంటూ బియ్యపు ఆరోపణలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. బొజ్జల కుటుంబం ఎపుడూ శాంతి కోరుకుంటుందన్నారు. ఈ విషయం శ్రీకాళహస్తి ప్రజలు అందరికీ తెలుసన్నారు. ప్రచారం కోసం బియ్యపు మధు, ఆయన అనుచరులు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడటం ఇకనైనా మానుకోవాలని సుబ్బయ్య హితవు పలికారు. లేదంటే ప్రజలే వారికి గుణపాఠం చెబుతారన్నారు.

# 2024 డిశంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి**

**మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఓంకార్**



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 26**

జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 14, 2024న జరుగుతుందని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ,మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ. ఓంకార్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. గిద్దలూరు కోర్టు పరిధిలోని న్యాయవాదులకు,పోలీస్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు,మునిసిపల్ అధికారులకు,బ్యాంకు అధికారులకు, టెలిఫోన్ డిపార్ట్మెంట్ అధికారుల తో శనివారం న్యాయమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఆయన తెలియజేశారు. హైవేలపై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు హితవు పలికారు. జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్లను జడ్జి పోలీస్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ రాజీపడదగిన క్రిమినల్ కేసుల్లో కక్షిదారులకు అవగాహన కల్పించి, వారి కేసులను రాజీ చేసుకునేలా చూడాలని, తద్వారా ఇరుపక్షాలు సంతోషపడతారని తెలియజేశారు. సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, టెలిఫోన్ కేసులు, బ్యాంకుల ప్రీలిటిగేషన్ కేసులు, రాజీ చేసుకోవాలని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎం.రంగారెడ్డి, న్యాయవాది సంగీతరావు ఏ. జి. పి, న్యాయవాదులు పి. రాజశేఖర్ రెడ్డి ,కె.హిమ శేఖర్ రెడ్డి,జె. రంగమోహన్, కే. పోలయ్య, ఎం. పిచ్చయ్య యాదవ్, కే. జనార్దన్ రాజు, షేక్ ఆదిల్, కంభం ఇన్స్పెక్టర్ కే. మల్లికార్జున,గిద్దలూరు ఇన్స్పెక్టర్ కె.సురేష్ రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు, బేస్తవారిపేట యస్.ఐ. యస్.వి.రవీంద్రా రెడ్డి, అర్ధవీడు ఎస్సై బి.పవన్ కుమార్,కోమరోల్ యస్.ఐ.జి నరసింహారావు, కంభం హెడ్ కానిస్టేబుల్, కోర్టు కానిస్టేబుల్స్ , గిద్దలూరు తాహసిల్దార్ ఎం.ఆంజనేయ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికం ఆఫీసర్ పి. రాజేష్ కుమార్, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరెడ్డి ,యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, గిద్దలూరు నగర పంచాయతీ మేనేజర్ బి.వి.రంగారావు, నగర పంచాయతీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్.కె జె.ఖాదర్ వలీ పాల్గొన్నారు.

# పోలీసు సంస్మరణ వారోత్సవాల ఓపెన్ హౌస్ అర్బన్ సీఐ సురేష్





**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 26**

పోలీసు సంస్మరణ వారోత్సవాల లో భాగంగాఅర్బన్ సీఐ కె సురేష్ ఆధ్వర్యంలో గిద్దలూరులోని అనూష పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జిలాని పాల్గొని విద్యార్థులకు పోలీసు స్టేషన్ గురించి , ఆయుధాలను కేసుల గురించి వివరించారు.

# కార్తీకమాసం సందర్భంగా కావలి డిపో నుండి ప్రత్యేక బస్సులు



**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 26**

కార్తీకమాసం సందర్భంగా కావలి నుండి వివిధ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపనున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణికులు, భక్తులు కోరిన మేరకు శ్రీశైలం, అరుణాచలం మరియు పంచారామ క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామం లకు ప్రత్యేక బస్సులను నడుపుతామని అయన అన్నారు. సదరు శైవ క్షేత్రాలను సందర్శించుకోవాలనుకునే భక్తులు ఇతర వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) లేదా ట్రాఫిక్ సూపరింటెండెంట్ లను 9966009395, 9493913989 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. పై సర్వీస్ లకు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంటుందని, కావున కావలి మరియు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా కార్తీకమాసంలో శైవక్షేత్రాల సందర్శించుకోవాలని డియం శ్రీనివాసులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌ని కలసిన జనసేన నాయకులు



**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 26**

శనివారం నాడు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ జనసేన అధ్యక్షులు రాజకీయ కార్యదర్శి శ్రీ పిడుగు హరిప్రసాద్ ను కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్ జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్ లు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలోని పంచాయితీలలో జరుగు కార్యక్రమాలు, గ్రామాల అభివృద్ధి, పంచాయతీ అధికారుల పనితీరు, జనసేన క్యాడర్,లీడర్స్, కూటమి నాయకుల ప్రాధాన్యత, కూటమి ప్రభుత్వంలో జనసేన నాయకులకు వచ్చిన అవకాశాలు కల్పించవలసిన ప్రాధాన్యతలు మొదలైన అంశాల గురించి కొండపి నియోజకవర్గం నాయకులు ద్వారా పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని తగిన సూచనలు సలహాలను ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ గారికి కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.

# టిడిపి సభ్యత్వం నమోదుకు శ్రీకారం చుట్టిన ఎస్.సి.వి నాయుడు





శ్రీ కాళహస్తి – పెన్‌పవర్, అక్టోబర్ 26

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు ప్రారంభించారు. తన స్వగృహంలో పార్టీ నాయకులు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు లక్షరూపాయల సభ్యత్వం నమోదు చేసుకొని, తదుపరి నాయకులకు కార్యకర్తలకు సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి సభ్యత్వాన్ని అందజేశారు. అనంతరం ప్రకాష్ నాయుడు లక్షరూపాయల సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి తిరుగులేని ప్రజాభిమానం పొందిన పార్టీగా గుర్తింపు ఉందని, భవిష్యత్తులోనూ పార్టీ బలోపేతంగా ఉండేవిధంగా నాయకులు కార్యకర్తలు సభ్యత్వం తీసుకొని పార్టీ శ్రేయస్సు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రకాష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, నారాయణ యాదవ్, సుబ్రహ్మణ్యం, సత్రవాడ ప్రవీణ్, గాలి బాలాజీ నాయుడు, హరిబాబు నాయుడు, మోహన్ కిషోర్ నాయుడు, కందాటి గురవారెడ్డి, గురుస్వామి, గోగినేని సురేష్, గోపాల్, కిషోర్, సుదర్శన్ నాయుడు, అంజూరు సుధాకర్, రఘురామ్, ప్రభాకర్ నాయుడు, గోగినేని సురేష్ నాయుడు, అశోక్ నాయుడు, ఈర్ల కిషోర్, మునిరాజమ్మ, గోవిందు, ఢిల్లీ ప్రతాప్, గోపి, శివ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎరిక్షన్ బాబు



స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పువర్ అక్టోబర్ 26

యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో 100 రూపాయల సభ్యత్వ నమోదు చేసుకోవాలని, ప్రమాద బీమాను 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడంతో పాటు వారి కుటుంబానికి విద్య, వైద్య సహాయాలను కూడా తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. పార్టీ శాశ్వత సభ్యత్వం కింద లక్ష రూపాయలతో శాశ్వత సభ్యుడితో పాటు మరిన్ని లాభాలను తెలుగుదేశం పార్టీ వారికి అందిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

# వంద రూపాయల సభ్యత్వంతో 5 లక్షల ప్రమాద భీమా

శ్రీ కాళహస్తి – పెన్‌పవర్, అక్టోబర్ 26

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు శ్రీ కాళహస్తి నియోజకవర్గం లో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఐదు లక్షల ప్రమాద బీమా పొందవచ్చని మరియు విద్యా,వైద్యం కొరకు ఆర్థిక సహాయం పొందవచ్చని ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కొంతమంది నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీని ఓడించడానికి కృషిచేసిన వారు ఈరోజు టిడిపి సభ్యత్వ నమోదు సందర్భంగా ఆన్లైన్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకుని సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసుకుంటూ,మేము టీడీపీ అని అధికారులను, ప్రజలను,నాయకులను, కార్యకర్తలను తప్పుదోవ పట్టించడానికి చుస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారాన్ని ప్రజలు అందరూ గమనిస్తున్నారని దీనిపై జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నియోజవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వెంటనే అటువంటి వారిని గుర్తించి వారి సభ్యత్వాన్ని రద్దుపరిచి వారిపై తగు



చర్యలు తీసుకోవాలని కోరారు.

**తెదేపా సభ్యత్వంతో కోసం వైకాపా నాటకాలు...:** వైసిపి శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో ఆడుతున్న నాటకంలో భాగంగా తెలుగుదేశం సభ్యత్వం ఉంది అని చెప్పి వైసీపీ నాయకులు ఇసుక అక్రమ రవాణా, మద్యం, భూ కుంభకోణాలలో నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తూ తెలుగుదేశం పార్టీకి అవినీతి మరకలు అంటించాడనికి ప్రయత్నిస్తూన్న వైసీపీ నాయకుల గురించి వైసీపీ అధిష్టానం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, చెంచయ్య నాయుడు, కిట్టు, జయప్రకాశ్,గుత్త విజయ్, సునీల్, మని, మునిరజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు విద్యార్థులందరూ పాఠశాలలను ఉండే విధంగా కృషి చేయాలి

*అన్ని యాజమాన్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహణ.*

*ప్రధానోపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చిన కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం.*



కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 26

బడి వయస్సు గల విద్యార్థులందరూ పాఠశాలల్లోనే ఉండే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని, డ్రాప్ అవుట్ ను గుర్తించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ప్రధానోపాధ్యాయులను కోరారు. కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో శుక్రవారం మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోగల ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు.ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం మాట్లాడుతూ, అపార్, నవంబర్ 14 నుంచి నిర్వహించబోవు తల్లిదండ్రుల సమావేశం, సీసీఈ మార్పుల నమోదు, డ్రాప్ అవుట్స్ తదితర అంశాలపై సుదీర్ఘంగా ఉపన్యసించి ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఆ సందర్భంగా మండల, క్లస్టర్ అపార్ కార్యాచరణ రూపొందించారు. కార్యక్రమం ఒకటో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు కొరకు ఉద్దేశించబడిందని ఆయన తెలిపారు. అపార్ సంఖ్య విద్యార్థులందరికీ ముఖ్యమని, అందువల్ల ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎన్నో పథకాలు పెట్టి అమలు చేస్తున్నదని అందువల్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థికి పాఠశాలల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట చేసే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండే విధంగా చూడాలని మధ్యాహ్న భోజన పథకం పై ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన కోరారు .బడి వయసుగల విద్యార్థులందరూ తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మరోసారి ప్రధానోపాధ్యాయులను కోరారు. ఆ కార్యక్రమంలో అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ,కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమారి, ప్రధానోపాధ్యాయులు మానం శ్రీనివాసరెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఎంఎస్ కోఆర్డినేటర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ రవీంద్రారెడ్డి, సీఆర్పీలు రామంజి, పుల్లయ్య ,ఆదినారాయణ, ఆంజనేయులు ,ఐ ఈ ఆర్ టి లు శ్రీనివాస్ రెడ్డి ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దోచుకుంటున్న గ్రోమోర్ యాజమాన్యం

## రైతన్నకు భరోసా ఎక్కడ

## పట్టించుకోని అధికారులు




ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 26

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామం లోని గ్రోమోర్ లో రైతులకు అవసరమైన ఎరువులు ఇవ్వకుండా తాము ఇచ్చినవే తీసుకోవాలని ఉప్పుగుండూరు గ్రోమోర్ యాజమాన్యం రైతులు ఇబ్బంది పెడుతుంటే అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.రైతులకు అవసరం లేని దుబ్బు,గుళికలు మైక్రో న్యూట్రిషన్ తీసుకుంటేనే ఎరువులు ఇస్తామని లేకుంటే డిఎపి యూరియా ఇవ్వమని రైతులపై అదనపు భారం మోపుతూ, వెనక్కిపంపిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు,వరదలకు పంటలు మునిగి మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని,అరకొరగా ఉన్న ఆ పంటలను కాపాడుకుందామని రైతులు ఆందోళన చెందుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ సామెతగా వ్యవసాయ ఖర్చులు. సాగు ఖర్చులు పెరిగి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది.వ్యవసాయం నష్టదాయకంగా ఉన్న తరుణంలో ఈవిధంగా అవసరం లేని ఉత్పత్తులు అంటకట్టడానికి ప్రయత్నం చేయడం చాలా బాధాకరమని రైతులు వాపోతున్నారు. పలుమార్లు మండల ఏవోకి తెలియజేసినప్పటికీ ఇంకొక చోట కొనుక్కోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు రైతులను దోచుకుంటున్న గ్రోమోర్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని నాగులప్పలపాడు మండల రైతులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల వ్యవసాయ సంఘం నాయకులు .రాయపూడి సుదర్శనం,పెంటాల శ్రీనివాసరావు, ఏలియా, ఏబు రాపర్ల రాంబాబు తదితర రైతులు ఉన్నారు.

# సంస్కారవంత వంతమైన రాజకీయాలు ఏవి..?

**రెండు లారిల రేషన్ బియ్యం పట్టుపడిందిగా దొంగలు ఎవరో తేల్చు..**

**కోతమిషన్ కోసం మాజి మంత్రి సురేష్‌తో గూడుపుతాని చేయలేదా.మరి నువ్వు ఏ పార్టిలో ఉన్నావు.**

స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 26

సంస్కారం వంతమైన రాజకీయాలు చేయాలని నీతులు బోధించే నీ సంస్కారవంతమైన రాజకీయాలు ఎక్కడని,,నీ సంగతంతా నీ పార్టి వాళ్ళకు తెలుసని , అక్రమ వ్యాపారాలు చేసేది మీరే. ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు, రాజకీయమా రాజకీయంలో నైతిక విలువలు ముఖ్యమని ఏ నాయకుడైన విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎస్ఆర్సిపి నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా శాసనసభ్యులు అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని. అందులో అందరికీ వా టాలు ఉన్నాయని తెలియజేశారు అన్నారు. ఈ విషయమై ప్రభుత్వం అధికారం చేపట్టిన 150 రోజులలో నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ దందా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పై ప్రశ్నించామన్నారు... అలాగే కొందరిని ఇబ్బందులు పెడుతున్ననేపథ్యంలో చేసే వ్యాపారాలు అక్రమమా సక్రమమా అని తమ ప్రశ్నించామన్నారు. తన వద్ద ఆధారాలు ఉన్నాయని తాను నిరూపించుకున్నట్లే వారు కూడా నిరూపించుకోవాలని అలా కాక చీరలు గాజులు అమ్ముకునే వారు నన్ను విమర్శించేవారా అంటూ కించపరిచే విధంగా మాట్లాడటం రాజకీయ నాయకుల లక్షణం కాదన్నారు. 25 సంవత్సరాల క్రితం విమర్శించిన నాయకుడికి వారి తండ్రిగారికి రెండు ఎకరాల పొలం ఉండేదని. మరి ఇప్పుడు కోటి రూపాయలు టాక్స్ కడుతున్నానని చెప్పటం రాజకీయ అవివేకం అన్నారు. ఎన్ని అక్రమాలు చేయకుంటే ఎంతమంది చావుకు కారణం కాకుంటే ఎంతమంది తల్లుల తాళిబొట్లు తెంచకుంటే ఈ స్థాయికి వచ్చావు అని ఆయన ప్రశ్నించారు మరోసారి వ్యక్తిగత విమర్శలు చేస్తే పర్యవసానం తీవ్రంగా ఉంటుందని అన్నారు గత మా ప్రభుత్వంలో మీ బంధువు రాచకొండ పంచాయితీలో విధులు నిర్వహించారని ప్రస్తుతం మీరు మాత్రం వైఎస్ఆర్ సీపీకి చెందిన ఏ ఒక్కరు నియోజకవర్గంలో పనిచేయకూడదు అంటూహుకుం జారీ



చేయడం ప్రజలపై మీకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు. మాజీ మంత్రి సురేష్ పై వ్యాఖ్యానించారు అని మరి నీ టింబర్ డిపోను కాపా డుకొనడానికి ఎన్నిసార్లు ఆయన గృహం చుట్టూ ప్రదక్షిణలు చేశావో నువ్వు మర్చిపోయిన ఎవరు మరువరున్నారు. తాను పార్టీ పుట్టుక నాటి నుండి విధేయుడుగా ఉన్నానని రాష్ట్ర ప్రభుత్వం పదవులు ఇచ్చిందని మరి నీ మల్లపాలెం గ్రామంలో ఏనాడైనా టిడిపి గెలిచిందా గెలిపించుకున్నావా అంటూ ప్రశ్నించారు. మేము నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ దేశం దందా గురించి మాట్లాడితే వాటి విషయాలు పక్కన పెట్టి అడ్డగోలుగా సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పేదల రేషన్ అమ్మకాలు ఏమిటి నాకే రేషన్ ఇవ్వాలి లేకుంటే నీ డీలర్ షిప్ ను రద్దు చేస్తామంటూ బెదిరించిన విషయం నియోజకవర్గ ప్రజలందరికీ విదితమే అన్నారు. ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలకు తావు లేకుండా అధికారమిచ్చారు పేదలకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యత నడుచుకోవాలని ఇలాగే వ్యక్తిగత విమర్శలు చేస్తూ పోతే పూర్వ తరాల నుండి అంతా బయటికి వస్తాయన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల రెడ్డి సర్పంచులు సత్తిరెడ్డి వెంకటేశ్వర్లు నాయక్ కోటిరెడ్డి లతోపాటు బాల గురవయ్య కోటేశ్వరరావు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతిగృహాలను తనికీచేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్

*వసతిగృహాల నిర్వహణలో లోపాలను ఎత్తి చూపి ఆగ్రహం*




గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 26

అమరావతి ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో గిద్దలూరులోని ప్రభుత్వ బి.సి బాలికల హాస్టల్, ప్రభుత్వ బి.సి బాలుర హాస్టల్ ,ప్రభుత్వ బి.సి కాలేజీ బాలుర హాస్టల్, ఆది ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోని మానసిక వికలాంగుల హాస్టల్ ను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ శనివారం ఆకస్మికముగా తనిఖీ చేశారు.బి.సి.బాలికల హాస్టల్ నందు వాన నీరు హాస్టల్ లోపలికి రావడం పట్ల ఆరా తీశారు .బాలుర హాస్టల్ నందు మురుకునీరు బయటకు పోయేందుకు సరైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బాత్రూంల నిర్వహణ పట్ల,మురికి నీరు నిలువ ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటి నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులకు దోమలతో ఇబ్బందులు ఏర్పడకుండా, వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .పిల్లలందరూ శ్రద్ధగా చదువుకొని మంచి పౌరులుగా ఎదగటానికి హాస్టల్లో సరైన సదుపాయాలను కల్పించవలసి నదిగా ఆదేశించారు. వారికి నాణ్యమైన ఆహారం, మంచి త్రాగునీరు, మంచి గాలి, వెలుతురు వచ్చేట్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే వారి పై అధికారులకు తెలియజేయాలన్నారు.

## మాజీ జెడ్పిటిసి చింత రామారావు సతీమణి శ్రీదేవి దశదినకర్మకు హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్



పెన్ పవర్, అక్టోబర్ 26, అద్దంకి

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం వెల్లల చెరువు గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ చింతా రామారావు సతీమణి శ్రీదేవి ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శనివారం దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో అట్లా చిన్న వెంకటరెడ్డి, తేలప్రోలు రమేష్, అట్లా పెద్దవెంకట రెడ్డి, చేవూరు వాసిరెడ్డి,స్థానిక తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు . శ్రీదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు చెంచు గరటయ్య, మాజీ శాప్ నెట్ చైర్మన్ కృష్ణ చైతన్య.


# జిల్లా అధ్యక్షుడని కలిసిన వైసిపి నాయకులు

ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 26

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని ఒంగోలు జిల్లా కార్యాలయంలో ఉప్పుగుండూరు గ్రామ అధ్యక్షులు మాదాసు రాంబాబు విద్యార్థి విభాగం అధ్యక్షులు పాలపర్తి ప్రవీణ్ ఎస్సీ సెల్ నాయకులు యాదల.నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నాయకత్వంలో క్రమశిక్షణతో పనిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా పనిచేస్తామని వారు తెలిపారు.



## ఆలయాల్లో బ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించడం పై హర్షం వ్యక్తం చేసిన పెనుబాపల వెంకటేశ్వర్లు



**కావలి పెన్ పవర్ అక్టోబర్ 26**

రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల నుండి నాయి బ్రాహ్మణులు చేస్తున్న ఉద్యమాలకు ఫలితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణుల, సమస్యలు తెలుసుకుని వారికి ఒక ప్రత్యేక స్థానం కల్పించాలని ఉద్దేశంతో ఇటీవల ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు మరియు నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించడంపై కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయతీ నడింపల్లి గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సోదరుడు మరియు నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణులు, నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలనే దృఢ సంకల్పంతో ఆలయాల్లో పనిచేసే అర్చకులకు నెలకు 10,000 ఉన్న వేతనం 15 వేలకు పెంచుతూ, ధూప దీప నైవేద్యం కోసం ఆలయాలకు ఇచ్చే మొత్తం 5,000 నుండి పదివేల కు పెంచుతూ, వేదవిద్య చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న వారికి నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆలయ ట్రస్టు బోర్డులో ఇద్దరు చొప్పున బోర్డు సభ్యులను అదనంగా నియమించడం పట్ల బ్రాహ్మణులు,నాయి బ్రాహ్మణులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటామని తెలిపారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు






**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 26**

ఎస్సై కే.అనుక్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన కల్పించి, ఆయుధం చేతపట్టి వాటి యొక్క పనితీరును విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఎస్ఐ గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం జ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. శాంతిభద్రతల కోసం ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది, పాఠశాల యొక్క ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ భగీరథ సగరా లేక ఉప్పర సేవా సంఘం నూతన కార్యవర్గం

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 23**

భగీరథ సగరలేక ఉప్పర సేవా సంఘం గిద్దలూరు జోన్ పరిధిలోని గిద్దలూరు రాచర్ల కొమరోలు మండలాల సగర కులస్తుల సమావేశం శనివారం శ్రీ కాళికాంబ దేవాలయం లో శ్రీ దండూరి సోమయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు సోమయ్య మాట్లాడుతూ సగర వంశస్తులందరూ భవిష్యత్తులో ఆర్థికంగా సామాజికంగా ఉద్యోగ విద్య వైద్య పరంగా అభివృద్ధి చెందడానికి సగర వంశస్థులు ఐకమత్యంగా ఉండి సంఘాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరినారు. తదుపరి సగర సేవా సంఘం కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా: దండూరి సోమయ్య, ఉపాధ్యక్షులుగా గిద్దలూరు మద్దులేటీ గౌరవాధ్యక్షులుగా .మజారి రాములు, ప్రధాన కార్యదర్శిగా జూటూరు చిన్న సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శులుగా దండ బోయిన రమణ కొప్పుల పెద్ద నరసింహులు కసినబోయిన వెంకటస్వామి, కోశాధికారిగా కూరాకు మూర్తయ్య, గౌరవ సలహాదారునిగా ఎగ్గోని వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# తెలుగుదేశంపార్టీలో చేరండి-ఆదర్శరాజకీయాలలో భాగస్వాములుకండి

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**పెన్ పవర్, అక్టోబర్ 26, అద్దంకి**

తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు మాత్రమే కాదు, ఆపదలో తనని నమ్ముకున్న కుటుంబానికి అండగా నిలిచే బాధ్యత తో కూడిన సభ్యత్వం అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం సమీపంలో ఉన్న అతిధి గృహంలో శనివారం సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. మొదటగా 1లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని మంత్రి రవికుమార్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు మాత్రమే కాదని,ఆపదలో తనని నమ్ముకున్న కుటుంబానికి అండగా నిలిచే బాధ్యత తో కూడిన సభ్యత్వమని ఆయన అన్నారు. తెలుగువాడి ఆత్మగౌరవం కోసం అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశంపార్టీ చంద్రబాబు నాయకత్వంలో 40 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా కార్యకర్తల సంక్షేమ సారధి ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ శ్రేణులకు సభ్యత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని, నూతన సభ్యత్వ






విధానంలో 100 రూపాయలు చెల్లించి, సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద భీమా 5 లక్షల రూపాయలు వరకు వర్తిస్తుందన్నారు. గతంలో ఉన్న బీమా పరిహారాన్ని 2 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు .నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభత్వ నమోదు పై అవగాహన కల్పించి గతంలో జరిగిన నమోదు కంటే అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఈ దీపావళికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయనుందని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. అతి త్వరలో రైతులకు పెట్టుబడి సాయం అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. త్రాగునీరు, విద్యుత్ ,పారిశుధ్యం కు ప్రాధాన్యత కల్పించి ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయనున్నట్లు మంత్రి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎనుబర్ల ఎల్లమంద మండల నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి, తేలప్రోలు రమేష్, చేవూరి వాసిరెడ్డి, మాజీ ఎంపీపీ సన్నిబోయిన ఏడుకొండలు, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు సన్నెపోయిన గురుబ్రహ్మం, మహిళా నాయకురాలు కొనికి గోవిందమ్మ, తాగుబోతు సుజాత, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు, మరియు పార్టీ అనుబంధ విభాగాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మగుడి నుండి బాలికోన్నత

# పాఠశాల వరకు ఉన్నఆక్రమణలు తొలగించాలి

**పలమనేరు పరిరక్షణ సమితి సభ్యుల డిమాండ్**



**పలమనేరు అక్టోబరు 26(పెన్ పవర్):**

పలమనేరు పట్టణంలోని గంగమ్మగుడి నుండి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల వరకు గల రహదారిపై కొంతమంది దుకాణాల యజమానులు కేటాయించిన స్థలాల్లో కుండా ఆదుకాణాల ముందు రోడ్డు వరకూ ఆక్రమించి షాపులోని వస్తువులు రహదారిపై ఉంచడంతో వచ్చిపోయే ప్రజలకు, వాహనదారులకు,పాఠశాల విద్యార్థులకు తీవ్రమైన ఆటంకాన్ని కలిగిస్తున్నారని పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం పిళ్ళై,నరసింహులు తోపాటు సభ్యులు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డికి శనివారం వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. 2020వ సంవత్సరంలో అప్పటి కమిషనరుకు ఈ ఆక్రమణల సమస్యపై విన్నవించుకున్నామని అప్పట్లో చర్యలు కూడా తీసుకున్నారన్నారు. ఈ రహదారిలో గంగమ్మ ఆలయం, మారెమ్మ ఆలయం,శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజమడుగు గండికోట ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,గ్రంథాలయం తదితరవన్నీ ఉన్నాయన్నారు. అయితే దేవాలయాలకు, బ్యాంకులకు, పాఠశాలలకు, మున్సిపల్ ఆఫీస్ కు వచ్చే వెళ్లే ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారని బ్యాంకు ఎదుట దేవాలయాల ఎదుట కనీసం ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసేందుకు కూడా కావడం లేదన్నారు. గుడియాత్తం క్రాస్ రోడ్డు వద్ద గత ఏడాదిగా మురికి కాలువ మరమ్మత్తులు చేపట్టకుండా అలాగే వదిలేశారని తెలిపారు. ఈ విషయాన్ని కూడా పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నామని, పరిష్కారం చేస్తామని ఇంతవరకూ పరిష్కరించలేదన్నారు. ఆ మురుగు కాలువ ద్వారా వచ్చే దుర్వాసన వలన ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని, అలాగే ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుందన్నారు. డ్రైనేజ్ ప్రక్కనే రిజిస్టర్ కార్యాలయం ఉందని ఆ కార్యాలయానికి వచ్చే ప్రజలకు కూడా దుర్వాసన కలుగుతుందని తెలిపారు. ఇదే విధంగా పట్టణంలోని రంగబాబు సర్కిల్ వద్ద చికెన్ షాపులు కూడా రోడ్డుకు ముందర వరకు ఆక్రమించుకొని కోళ్లను పెట్టడం, వ్యర్థాలను కూడా రోడ్డుపైనే వదిలి వేయడంతో దుర్వాసన వస్తుందన్నారు. కోళ్ల మాంసాన్ని దుకాణాల ఎదుట వేలాడదీసి ఉంచడంతో రహదారుల గుండ వచ్చే వాహనాల వలన దుమ్ము ధూళి పడి కలుషిత మవుతుందని దీంతో ఆచికెన్ కొన్న ప్రజలు అనారోగ్యానికి గుర య్యే అవకాశం ఉందన్నారు. మదనపల్లి రోడ్డులో అంబేద్కర్ సర్కిల్ నుండి గుండు బావి వరకు నేషనల్ హైవే అధికారులు రోడ్డును వెడల్పు చేశారన్నారు. వెడల్పు చేసిన రోడ్డుపై అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆటోలు,కార్లు ప్రైవేట్ బస్సులు నిలుపుదల చేసి రోడ్డును ఆక్రమించారన్నారు. కొంతమంది అలాగే రంగమహల్ క్రాస్ నుండి దండపల్లి మలుపు వరకు రోడ్డుపై ఇరువైపులా ఉన్న దుకాణదారులు రహదారులను ఆక్రమించి వారి వ్యాపారాలు కొనసాగిస్తున్నారన్నారు,దీంతో కూడా ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఇదే మార్గంలో పలు కళాశాలలు,విద్యార్థిని విద్యార్థులకు ఆటంకం కలుగుతుందన్నారు. రంగమహల్ క్రాస్ వద్ద రిలయన్స్ మార్కెట్ ముందర ఉన్న స్పీడ్ బ్రేకర్ చాలా ఎత్తుగా ఉన్నందున కార్లకు క్రింద భాగం తగిలి డ్యామేజ్ అవుతుందని అలాగే ద్విచక్ర వాహనాల దారులు స్పీడ్ బ్రేకర్ వద్ద క్రిందపడి చాలామందికి గాయాలయ్యాయని అన్నారు. కావున పై పేర్కొన్న వాటినన్నిటిని గతంలో అధికారుల దృష్టికి తీసుకుపోయామని అయితే ఇంతవరకు వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కావున ప్రస్తుత అధికారులైనా స్పందించి వీటిపై చర్యలు తీసుకొని పలమనేరు ప్రజల ఆరోగ్యం మరియు ట్రాఫిక్ సమస్యలను పట్టించుకొని పరిష్కరించాలన్నారు. కాగా ఇదే విషయాన్ని మున్సిపల్ కమిషనరుకే గాక పలమనేరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారికి మరియు పోలీస్ ఇన్స్పెక్టర్లకు కూడా రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ సభ్యులు విజయకుమార్ రెడ్డి, అప్పలనాయుడు, నారాయణప్ప, శేఖర్, సాంబయ్య,దొరస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రజల మెడకు ఉరితాళ్లు

***- విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ -ఇంధన సర్దుబాటు చార్జీల పాపం జగన్ రెడ్డిదే***

***- జగన్ హయాంలోనే వసూళ్లకు అనుమతి కోరిన డిస్కంలు***

***- వాయిదా వేస్తూ... కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు***

**పెన్ పవర్, అక్టోబర్ 26, అద్దంకి**

విద్యుత్ రంగంలో జగన్ రెడ్డి చేసిన పాపాలే నేడు రాష్ట్ర ప్రజల పాలిట ఉరితాళ్లు అయ్యాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రస్తుతం ప్రజల మీద విద్యుత్ చార్జీల భారం పడుతోందని అన్నారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన అస్మదీయులకు దోచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు గానూ గతంలో చేసిన పీపీఏ లను జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కోని నిర్వీర్యం చేసి, ప్రజావసరాల కోసం అనే పేరుతో యథేచ్ఛగా ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేసినట్లు మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో చేసిన విద్యుత్ కొనుగోళ్లలో జగన్ సర్కార్ ఎక్కడా పారదర్శకత ప్రదర్శించలేదని మంత్రి గొట్టిపాటి అన్నారు. విద్యుత్ కొనుగోళ్లను క్విడ్ ప్రోకో విధానం ద్వారా జరిపి, వచ్చిన ప్రజల సొమ్ము అంతా తాడేపల్లి ప్యాలెస్ తరలించారని ఆరోపించారు. కేవలం విద్యుత్ కొనుగోళ్లు మాత్రమే కాకుండా బొగ్గు కొనుగోళ్ల వ్యవహారం అంతా కూడా రహస్యంగానే జగన్ రెడ్డి, పెద్దిరెడ్డిలు నడిపించారని స్పష్టం చేశారు. వీరు అనుసరించిన విద్యుత్ విధానాల పాపమే నేడు ప్రజల మెడలకు సర్దుబాటు చార్జీల ద్వారా చుట్టుకుందని గొట్టిపాటి విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి బరితెగింపు దోపిడి కారణంగా గడిచిన ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. అంతేగాకుండా జగన్ రెడ్డి చేసిన పాపాల కారణంగా ప్రస్తుతం ఏపీ ప్రజల మీద 2023-24 సంవత్సరానికి గాను మరో 11,826.42 కోట్ల భారం పడుతున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే ఈ మొత్తాన్ని డిస్కంలు ప్రజల నుంచి వసూళ్లు చేస్తామని ఈఆర్సీని కోరినా సంబంధీకులు వాయిదా వేస్తూ వచ్చారని మంత్రి తెలిపారు. చివరగా 2024 మార్చి నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేయాల్సి వస్తే, ఎన్నికల నేపథ్యంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి ఉంటుందని వాయిదా పర్వం కొనసాగినట్లు ఆయన స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డి గద్దె దిగిపోతూ కూడా తాను చేసిన దోపిడీని ప్రజల నుంచి వసూలు చేయాలని ఈఆర్సీని కోరడం



ప్రజలు గమనించాలని కోరారు. గత ప్రభుత్వంలోనే ప్రజల నుంచి వసూలు చేయాల్సిన మొత్తాన్ని కమిషన్ వాయిదా వేస్తూ అక్టోబర్ లో నిర్ణయం తీసుకుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ కారణంగా జగన్ రెడ్డి చేసిన అక్రమ వసూళ్లు చంద్రబాబు నాయుడు హయాంలో కట్టాల్సి వస్తోందని గుర్తు చేశారు. జగన్ రెడ్డి హయాంలో తీసుకున్న అనాలోచితన నిర్ణయాలతోనే ప్రజలపై విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం పడిందని స్పష్టం చేశారు. ఇదెలా ఉంటే కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక సాక్షి తప్పుడు కథనాలను ప్రచురిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. పాపాలన్ని జగన్ అండ్ కో చేసి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాపాలకు పరాకాష్ట అయిన సాక్షి పత్రికను అడ్డంపెట్టుకుని తప్పుడు కథనాలను ప్రచురించడం మంచిది కాదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

## అన్ని వర్గాల పౌరుల రక్షణకే మన దేశ చట్టాలు

**చట్టాల ఆచరణతోనే ప్రజాస్వామ్య విజయం**

**పుస్తకాన్ని ఆవిష్కరణ చేస్తున్న స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్**



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 26**

ప్రపంచంలో గొప్ప రాజ్యాంగం ఉన్న అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదేనని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్దిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఒంగోలు జిల్లా కోర్టు సముదాయంలోని ఆయన కార్యాలయంలో, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు అనిశెట్టి సాయికుమార్ రచించిన' ప్రజాస్వామ్య ప్రస్థానం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. న్యాయవాది, జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ నూకతోటి రవికుమార్ నేతృత్వం వహించి నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ అన్ని వర్గాల పౌరుల రక్షణకు మన చట్టాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ సమానులేనని, సమానత్వ సాధన కోసం ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా ఉపకరిస్తుందో ఈ పుస్తకంలో సాయికుమార్ సమగ్రంగా చర్చించారని అన్నారు. మరొక మాజీ స్పెషల్ ప్రాసిక్యూటర్ పివిఆర్ రాఘవరావు మాట్లాడుతూ చట్టాల ఆచరణలో పోలీసులు న్యాయమూర్తుల పాత్రలు గురించి కూడా విశేషంగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది డీఎస్కే.చక్రవర్తి ఆడే రామ సుబ్బారావు, నూకతోటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాన్ని సాధిస్తే ఉజ్జ్వల భవిష్యత్ గ్యారంటీ

***శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్***

***మేనేజింగ్ డైరెక్ట ర్ డాక్టర్ తాడివలస దేవరాజు***

**చీరాల, అక్టోబర్ 26,పెన్ పవర్**

నైపుణ్యాన్ని సాధిస్తే ఉజ్జ్వ ల భవిష్యత్ గ్యారంటీ అని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. చీరాల ని యోజకవర్గ పరిధిలోని,ఈపూ రుపాలెం ఎస్ కె.బామ్మనాయుడు ఐటిఐ కళాశాల ప్రాంగణం లో, ఐటిఐ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులకు నిర్వహించిన సర్టిఫికేట్ కాన్వకేషన్ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, చీరాల మండల మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు లు హా జరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నైపుణ్యా న్ని పెంపొందించుకుంటే, భవిష్యత్తు ని అద్భుతంగా తీర్చిది ద్దుకోవచ్చని, స్పష్టం చేశారు. వ్యక్తిత్వ వికాసానికి కావలసిన సూచనలు, సలహాలు అందజే శారు. పలువురు పారిశ్రామిక వేత్తలు సాధించిన విజయాల ను, స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని సూచించారు. అనం తరం ఉత్తీర్ణులైన విద్యార్థుల కు, సర్టిఫికెట్లను అందజేశారు. 60 మంది విద్యార్థులు, పరీక్ష లకు హాజరు కాగా, 60 మంది ఉత్తీర్ణులవడం ప్రశంసనీయమ ని, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యా పకులను అభినందించారు. కా ర్యక్రమంలో సత్తార్ ఎడ్యుకేష నల్ సొసైటీ అధ్యక్షులు, ఎస్ కె బామ్మ నాయుడు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఏ.సత్తార్, అధ్యాపకులు కె.వి.శేషయ్య, శైలజ, జ్యోతి, జిలాని తదిత రులు పాల్గొన్నారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పేట నియోజకవర్గంలో ప్రారంభమైన టీడీపి సభ్యత్వ నమోదు కార్యక్రమం





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 26**

పట్టణం లోని 19 వ వార్డు లో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమధ్ ఖాన్ , పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అనీ, వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ..ఐదు లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్య, ఉపాధి సహాయం అందిస్తుంది తెలుగుదేశం పార్టీ. వాట్సప్, టెలిగ్రామ్, తెలుగుదేశం పార్టీ వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరు సొంత గానైన సభ్యత్వం తీసుకోవచ్చు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఫనీ , 19 వ వార్డు కౌన్సిలర్ నజీమ బేగం , వార్డు పార్టీ అధ్యక్షులు అబ్దుల్ బాషా ,యలగల ఏసుబాబు , పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి సదాశివరావు ,కరిముల్లా ,భీమవరపు సుబ్బారావు, ఎస్ ఎస్ సుభానీ , తుపాకుల అప్పారావు , జవ్వాజి మధన్, కొండా వీరయ్య , గుర్రం నాగ పూర్ణచంద్రరావు ,బడుగు జాకోబ్ ,అజారుద్దీన్ , అమరా రమాదేవి, కే బిరోడ్డు మస్తాన్ వలి , గట్టుపల్లి మణిక్యారావు ,ఒంటిపులి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**రూరల్ మండలంలో సభ్యత్వ నమోదు...**

రూరల్ మండలంలోని కుక్కపల్లివరిపాలెం గ్రామంలో మండల అధ్యక్షులు జవాజీ మధన్ మోహన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా ,మాజీ మండల అధ్యక్షులు నాగభైరవ ఆంజనేయులు, అంబటి సొంబాబు ,మండల సెక్రటరీ బడుగు జాకబ్ ,కోడె హనుమంతరావు , గుత్తా వెంకటేశ్వర్లు , కట్ట వెంకటేశ్వర్లు , తదితర నాయకులు,గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## తేళ్ల సుబ్బారావు ని పరామర్శించిన : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 26**

విద్యా సంఘం అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తేళ్ల సుబ్బారావు కు ఇటీవల జరిగిన చిన్న రోడ్డు ప్రమాదంలో గాయాలవడంతో ఈ నేడు వారింటికి వెళ్లి వారిని పరామర్శించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి , నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తదితర టీడీపి నాయకులు ఉన్నారు.

## ఒంగోలు సాధారణ ఆస్పత్రిలో బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మాధవీలత



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 26**

సివిల్ సర్జన్ సి.ఎస్.ఆర్.యమ్.ఓ.గా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ఒంగోలులో డాక్టర్ మాధవీలత బాధ్యతలు స్వీకరంచారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో, నూతన ప్రకాశం జిల్లాలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖలో వైద్య అధికారిగా, జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారిణి గా 25 సంవత్సరములు విశిష్ట సేవలు అందించారు.కోవిడ్ సమయములో చీరాల లో డాక్టర్ మాధవిలత చేసిన సేవలు కొనియాడదగినవని పలువురు డాక్టర్లు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు , సూపరిండెంట్ డాక్టర్ దుర్గ దేవి,డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ ,డాక్టర్ శ్రీదవి ,డాక్టర్ బి.తిరుమలరావు ,డాక్టర్ బాలాజీ నాయక్ వైద్య సిబ్బంది డాక్టర్ మాదవి లతని అభినందించారు.

## మున్సిపల్ కుళాయిల ద్వారా వస్తున్న నీటిని కాచి, చల్లార్చి తాగాలి...

### లీకులు, నీరు కలుషితమైతే వెంటనే సమాచారం ఇవ్వాలి -మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 26**

ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలు మున్సిపల్ కుళాయిల ద్వారా వస్తున్ననీటిని కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల 15 రోజులు పాటు వర్షాలు కురిసాయని, సాగర్ నుంచి జలాలు సైతం రంగు మారి వస్తున్నాయని చెప్పారు. మున్సిపాలిటీ నుంచి విడుదలయ్యే నీటిని పూర్తి స్థాయిలో క్లోరినేషన్ తదితర ప్రక్రియల ద్వారా శుద్ధి చేసి విడదల చేస్తామన్నారు. అయితే ఎక్కడైనా లీకులు ఏర్పడినా, ఇతర కారణాల వల్ల నీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుందని వెల్లడించారు. అత్యధికంగా నీటి కాలుష్యం వల్ల అనారోగ్యం బారిన పడటానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో మంచినీటిని నేరుగా తీసుకోవడం మంచిది కాదున్నారు. మున్సిపల్ కుళాయిల ద్వారా విడుదలయ్యే నీటిని కాచి చలార్చి తీసుకోవాలని సూచించారు. పట్టణ పరిధిలో ఎక్కడైనా లీకులు ఏర్పడినా, రంగు మారి కలుషిత నీరు వస్తున్నా, నీరు దుర్వాసన ఉన్నా తమకు సమాచారం ఇవ్వాలని యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేస్తామన్నారు.



## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు






**విజయవాడ, పెన్ పవర్ అక్టోబర్ 26:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మరియు విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆదేశానుసారం శనివారం 19 వ డివిజన్ లబ్బీపేట ఏరియాలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గద్దె క్రాంతి. డివిజన్ పార్టీ అధ్యక్షులు భాగం సాయిప్రసాద్. ఎస్ ఫిరోజ్. ఎండి ఖలీల్. ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పుట్ల రమణ ఎస్.కె కలాం. గఫారి. గఫార్. గఫూర్. నాగేంద్ర. తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాల కోటగా మారుతున్న చిలకలూరిపేట

### చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 26**



పట్టణంలో ప్రతి ఇంట్లో ఒకరు లేదా ఇద్దరు జ్వరాల బారిన పడుతుంటే పురపాలక సంఘ , ప్రజారోగ్య శాఖల అధికారులు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యం రాధాకృష్ణ ప్రశ్నించారు. కాలువల పరిశుభ్రత పేరుతో ఆక్రమణలు పాక్షికంగా తొలగించారని ఫలితంగా వ్రతం చెడ్డా ఫలితం దక్కలేదని రాధాకృష్ణ అన్నారు. పట్టణంలోని వైద్యశాలలన్ని జ్వర పీడితుల తో కిటకిటలాడుతున్నాయి అంటే ఎంత పెద్ద సంఖ్యలో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారో అర్ధమవుతుందన్నారు. పేద ప్రజలు జ్వర విముక్తులు కావడం కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసే ఆర్థిక స్థోమత లేక ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో అధికారులు దృష్టిలో పెట్టుకొని స్పందించాలని యుద్ధ ప్రాతిపదికన ప్రజారోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని రాధాకృష్ణ పురపాలక, ప్రజారోగ్య శాఖల అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆక్రమణలు తొలగింపు విషయంలో పేదలపై రణం పెద్దల ముందు శరణం అన్న రీతిలో వ్యవహరించిన అధికారుల తీరును రాధాకృష్ణ ఖండించారు.ఆక్రమణల తొలగింపు కారణంగా జీవనోపాధి కోల్పోయిన బి.సి, మైనారిటీ, యస్సీ, యస్టీ వర్గాలకు చెందిన చేతి వృత్తులు,చిరు వ్యాపారాలు చేసుకుని జీవనం సాగించే వారికి నష్ట పరిహారం చెల్లించాలని ప్రత్యామ్నాయ జీవన మార్గాలు చూపించాలని రాధాకృష్ణ పురపాలక సంఘ అధికారులను డిమాండ్ చేశారు.

## ఎరువుల విక్రయాల్లో అవకతవకతలు జరిగితే చర్యలు తప్పవు

### మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 2**

ఎరువులు పురుగుమందుల విక్రయాల్లో ఎలాంటి అవకతవకలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులబ్దిన్ హెచ్చరించారు శనివారం నాడు పొదిలిలో ఆయన ఎరువుల డీలర్స్ ల తో సమావేశం జరిపారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్ మాట్లాడుతూ ఎరువుల విక్రయాల్లో అలాగే పురుగుమందుల నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉన్న, సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే ప్రతి ఫెర్టిలైజర్ షాప్ ముందు ఎరువులు పురుగుమందుల రేట్ల బోర్డును విధిగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు అలాగే ఎరువులు పురుగు మందుల విక్రయాలకు సంబంధించిన బిల్ పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు విధిగా ఎరువుల షాపుల్లో ఉండాలని వ్యవసాయ అధికారి జైనులాబ్దిన్ ఆదేశించారు ఎరువుల షాపుల్లో విక్రయించే ఎరువులు, పురుగుమందుల్లో ఎటువంటి నాణ్యత లోపించిన, సంబంధిత షాపుల యజమానులపై చట్టరీ చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి జైనులబ్దిన్ హెచ్చరించారు సమావేశంలో ఎరువుల డీలర్స్ పాల్గొన్నారు

## టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం - తేళ్ల మనోజ్



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 26**

రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు, సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ సూచనలతో శనివారం అమ్మనబ్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల.మనోజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని తెలుగుదేశం శ్రేణులు,ప్రతి ఒక్కరు టిడిపి కార్యకర్తకు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఉత్సాహంగా పాల్గొనాలని,తెలియజేశారు.ముందుగా మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ సభ్యత్వము నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఈదర వెంకట కృష్ణారావు,యూనిట్ ఇంచార్జి వలేటి పాండురంగారావు, మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బేగ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు స్వర్ణ కిషోర్ బాబు,బూత్ ఇన్చార్జి సిరిమళ్ల ఏలియా బొద్దపాటి కృష్ణ , మందపాటి ఆంజనేయులు పాల్గొన్నారు.

## సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల

# సంక్షేమంలోనే తెలుగుదేశం బలం

### తెదేపాలో క్రియాశీలక శాశ్వత సభ్యత్వం తీసుకున్న ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి 26**

దేశంలోనే వేరే ఏ రాజకీయ పార్టీకి లేని రీతిలో ఉన్న సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల సంక్షేమం చూడడంలోనే తమపార్టీ బలమంతా ఉందన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. పార్టీ అధ్యక్షుడిని నుంచి క్షేత్రస్థాయి కార్యకర్త వరకు చూపే క్రమశిక్షణ, నిబద్ధత, కట్టుబాట్లు తిరుగులేని అదనపు బలాలు అన్నారు. సభ్యత్వ నమోదు, కమిటీలు, రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక వరకు అన్నింటా అది కనిపిస్తుందన్నారు. చిలకలూరిపేట 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. కార్యకర్తల సమక్షంలో ఆన్‌లైన్‌లో రూ.లక్ష చెల్లించి పార్టీ క్రియాశీలక శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ ఎన్నికల నియమావళిని అనుసరించి ముందుకెళ్తోందన్నారు. ఈ సారి పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి ఒక ప్రత్యేకత ఉందని, రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచారన్నారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి సాధారణంగా చనిపోయినా ఆ రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నారని తెలిపారు. గతంలో ఇలాంటి సౌకర్యం లేదన్నారు. దేశంలోని రాజకీయ పార్టీల్లో కార్యకర్తల సంక్షేమం కోసం బీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు. సభ్యత్వానికి ఇచ్చే రూ.100 కూడా బీమాకు తక్కువేనని, రూ.5 లక్షల ప్రమాద బీమాకు రెండేళ్లకు రూ.105 ఖర్చు అవుతుందన్నారు. కార్యకర్తలు ఇచ్చే రూ.100కి పార్టీ కొంత చెల్లించి బీమా కల్పిస్తుందన్నారు. ప్రభుత్వంలో ఏ పని కావాలన్నా ఈ సభ్యత్వం ఒక హక్కులా ఉంటుందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే ఆ హక్కునే పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వంలో ప్రజలందరికీ సమానంగా ఉంటుందని, పార్టీ సభ్యత్వ నమోదు కార్డు ఉంటే అదనంగా పార్టీ పరంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరికీ వంద రూపాయలు పెద్దగా ఎక్కువ కూడా కాదన్నారు. పార్టీ సభ్యత్వ నమోదును తేలిగ్గా తీసుకోకుండా ఎవరి వంద రూపాయలు వారే ఇచ్చి చేసుకుంటే పార్టీ పట్ల అంకితభావం ఉన్నట్లుగా ఉంటుందన్నారు. సూపర్ సిక్స్‌తో పాటు ఇతర ప్రభుత్వ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నామని, ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అన్నింటికీ మించి జగన్‌రెడ్డి కబంధహస్తాల నుంచి రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎవరు ఏం మాట్లాడినా బెదిరింపులు ఉండేవని, ఇప్పుడు అలాంటి బెదిరింపుల బెడద కూడా పోయందన్నారు. పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగస్వాములు అయితే పార్టీలో వారికి ఒక హక్కుగా ఉంటుందన్నారు. పార్టీ సభ్యత్వం లేకపోతే ఎలాంటి పదవులు కూడా ఇవ్వబోమన్నారు. పార్టీ సభ్యత్వం లేకపోతే పార్టీలో దేనికి అరత పొందలేరని అన్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని పొందవచ్చన్నారు. దీపావళి నుంచి గ్యాస్ సిలిండర్ కూడా ఇవ్వబోతున్నామని, 4 నెలలకు ఒక సిలిండర్ ఇస్తామన్నారు. ఇల్లు కట్టుకునే వారు ఎక్కడికైనా వెళ్లి ఉచితంగా ఇసుక తెచ్చుకోవచ్చని.. ఎవరూ ఆపడానికి కూడా వీల్లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందించడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పార్టీ సభ్యత్వంతో పాటు అరులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటును కూడా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా,పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి,టీడీపి నాయకులు, ఆళ్ల సితరామిరెడ్డి,వార్డు అధ్యక్షుడు ఒంటిపులి వెంకట్, సెక్రటరీ నాగరాజు,ఓడల సాంబశివరావు, మహిళా నాయకురాలు రాయి పద్మా ,టీడీపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన





**వేటపాలెం ,పెన్ పవర్ ,అక్టోబర్ 26**

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శనివారం వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు స్థానిక జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంనిర్వహించారు. పోలీస్ సిబ్బంది విధులు, బాధ్యతలు,ఠాణా నిర్వహణ, ఆయుధాలు, చెరసాల, కేసులు,సెక్షన్లు, రిజిస్టర్ల నిర్వహణపై ఎస్సై విద్యార్థులకు వివరించారు.

## సెల్ ఫోన్ ఉచిత శిక్షణ

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 26**

రూడ్ సెట్ సంస్థలో నవంబర్ 4వ తేదీ నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు సెల్ ఫోన్ రిపేరు నందు ఉచిత శిక్షణ ఇవ్వబడునని రూటసెట్ సంస్థ డైరెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు ఈ శిక్షణకు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత పురుషుల అరులు. అలాగే 18 నుండి 45 సంవత్సరములు వయసు కలిగి ఉండి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు కలిగి ఉండవలన్నారు. ఈ శిక్షణ కాలంలో శిక్షణతో పాటు భోజనం మరియు వసతి సౌకర్యాలు ఉచితంగా కల్పించబడునని తెలియజేశారు.

ఔత్సాహిక అభ్యర్థులు 94925 83484 ఫోన్ నెంబర్ ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.



# సబ్సిడీ పప్పు సెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కొమరోలు లోని ఆర్బికే 2లో పప్పు శనగల విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేసిన అగ్రికల్చర్ అసిస్టెంట్ నాన్సి ఆర్నాల్డ్. ముఖ్యఅతిథిగా హాజరై సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసిన జడ్పిటిసి వెంకట నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు వీరంరెడ్డి వీర రాఘవరెడ్డి కుమారుడు శివరామిరెడ్డి.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 26**


ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న పప్పు సెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు పేర్కొన్నారు. శనివారం కొమరోలు లోని రైతు భరోసా కేంద్రం 2లో పప్పు సెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ఆర్బికే 2 అగ్రికల్చర్ అసిస్టెంట్ బి. నాన్సి ఆర్నాల్డ్ అధ్యక్షత వహించగా ,ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు వివి రాఘవరెడ్డి కుమారుడు శివరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఆ సందర్భంగా వెంకట నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సబ్సిడీపై పప్పు శనగ విత్తనాలను సరఫరా చేస్తున్నదని అన్నారు. అందువలన రైతులు విత్తనాలను పొంది సకాలంలో పంట సాగు చేసి మంచి దిగుబడులు పొందాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథులు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు .ఆర్ బి కే రెండు అగ్రికల్చర్ అసిస్టెంట్ నాన్సీ ఆర్నాల్డ్ మాట్లాడుతూ, తమ ఆర్బికే పరిధిలో దాదాపు 550 ఎకరాలలో పప్పు సెనగ సాగు చేసే విస్తీర్ణం ఉన్నదని ఆమె తెలిపారు. ఇప్పటివరకు జేజి 11 రకం విత్తనాల కొరకు 128 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా ,కాక్ 11 రకం విత్తనాల కొరకు 97 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన చెప్పారు. ఇప్పటివరకు జేజి 11 రకం విత్తనాల ప్యాకెట్లు 807 సరఫరా కాగా మరో 16 బ్యాగులు సరఫరా కావాల్సి ఉన్నాయని ఆమె వివరించారు ,కాక్ 11 రకం బ్యాగులు 562 సరఫరా కావాల్సి ఉన్నాయన్నారు. జేజి 11 రకం విత్తనాల క్వింటాలు ధర 7050 రూపాయలు కాగా, 20 కిలోల ప్యాకెట్ ధర 1410 గా ప్రభుత్వం నిర్ణయించిందని ,అలాగే కాక్ 11 రకం విత్తనాల క్వింటాలు ధర 9075 రూపాయలు కాగా, 20 కిలోల ప్యాకెట్ ధర 1815 రూపాయలు గా ప్రభుత్వము నిర్ణయించిందని ఆమె వివరించారు. విత్తనాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని, కావున రైతులు ఆర్బీకే 2 కేంద్రానికి వచ్చి సబ్సిడీపై పంపిణీ చేస్తున్న పప్పు సెనగ విత్తనాలను పొంది పంట సాగు చేసి మంచి దిగుబడులు పొందాలని ఆమె కోరారు. ఆ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదులో చీరాలను రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలపాలి

**చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య**

చీరాల, అక్టోబర్ 26,పెన్ పవర్ : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును రికార్డ్ స్థాయిలో చేసి, పార్టీ సభ్యత్వా ల నమోదులో, రాష్ట్రంలోనే చీరాలను నంబర్ వన్ గా నిల పాలని,చీరాల ఎమ్మెల్యే మద్దు లూరి మాలకొండయ్య నాయ కులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.చీరాల తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చి, చీరాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మొదటి సభ్యత్వాన్ని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, రాష్ట్రకార్యదర్శి నాతాని ఉమా మహేశ్వరరావు చేతుల మీదు గా అందుకున్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే యం.యం. కొండయ్య మాట్లాడుతూ, చీరా ల నియోజకవర్గం లో రికార్డు స్థాయిలో,పార్టీ సభ్యత్వాలను నమోదు చేయించి, చీరాల ని యోజకవర్గాన్ని, రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా నిలపాలని పిలు పునిచ్చారు. ముమ్ముందు తెలు గుదేశం పార్టీని, మరింత బలో పేతం చేసేందుకు, పార్టీ సభ్య త్వ నమోదు కార్యక్రమాన్ని, ఊరూరా ఉద్యమంలా చేపట్టి, ప్రతి కుటుంబంలో సభ్యులను, తెలుగుదేశం పార్టీ కుటుంబం లో సభ్యులుగా చేర్పించాలని కోరారు. ఎమ్మెల్యే కొండయ్య, ఆ తర్వాత ఆయన తనయు డు, టిడిపి చీరాల నియోజక వర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్ర నాథ్ పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నా రు. చీరాల నియోజకవర్గ వ్యా ప్తంగా, తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమా లు , పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా జరిగా యి. పెద్ద సంఖ్యలో నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## కల్వర్టు నిర్మాణం పనులు ప్రారంభం






**పీసీపల్లి పెన్ పవర్ అక్టోబర్ 26**

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా లక్ష్మక్కపల్లి పంచాయతీ నుండి వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారి పల్లి పంచాయతీ లోని ఆర్ అండ్ బి రోడ్డు వరకు గల మార్గ మధ్యలో ఇటీవల కల్వర్టు నిర్మాణాల కోసం 25 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. పనులకు సంబంధించి గ్రామ మాజీ సర్పంచ్ కోటపాటి మాల్యాద్రి ఆధ్వర్యంలో టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ముందుగా జేసీబీ సహాయం జంగిల్స్ క్లీయర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తిచేసి రాకపోకలకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఇంతకుముందు రాకపోకులకు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడే వాళ్ళమని పల్లె పండుగతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. కల్వర్టు నిర్మాణం పూర్తయితే బస్సు కూడా తమ గ్రామానికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. బస్సు సౌకర్యం కల్పిస్తే పీసీపల్లి , పెద్ద ఇర్లపాడు నుంచి అయ్యవారిపల్లి, వలేటివారిపాలెం మీదగా కందుకూరు వెళ్ళేందుకు సులువుగా ఉంటుందని చెప్పారు. వ్యాపారం, విద్యా ,వైద్య సౌకర్యాలకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన మాలకొండలో వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి పశ్చిమ ప్రాంతం నుండి ఎక్కువగా శుక్ర, శనివారాల్లో ఈ మార్గం నుండే వెళ్తుంటారని ఇప్పుడు ఆ సమస్య కూడా లేదని అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాలకొండ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి

**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 26**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొం డలో వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు జరగవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాల కొండపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం జరగవలసిన అభివృద్ధి పనులపై ఆలయ ఈవో, ఎండోమెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లతో మాట్లాడుతూ మాలకొండపైకి వెళ్ళు మార్గంలో డబల్ రోడ్డు, కొండపైన అమ్మవారు గుడికి వెళ్ళు మార్గంలో నూతన మెట్ల నిర్మాణం, ఎవరైనా ప్రముఖులు పుణ్యక్షేత్రానికి వచ్చిన సమయంలో వేద పండితులచే ఆశీర్వచనం కొరకు నూతన రూమ్ ఏర్పాటు, భక్తుల వాహనాల పార్కింగ్ సదుపాయాలపై అధికారులు పలు సూ చనలు చేశారు. మాలకొండ దిగువున ఉన్న చిన్న చిన్న వ్యాపారస్తుల కొరకు చిన్నచిన్న రూములతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదన తయారు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రతి శనివారం భక్తులకు అందించే అన్న ప్రసాదంలో నిర్వహణ లోపం ఉండరాదని ఆదేశించారు. అన్న ప్రసాద నిర్వ హణలో సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పా ట్లు చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సూచించారు. ఆయన వెంట మండల తేదేపా నాయకులు ఉన్నారు.





## పంచరామాలకు 350 బస్సులు




**విజయవాడ, అక్టోబరు 26, పెన్ పవర్:** కార్తికమాసం నవంబర్ 2 నుంచి ప్రారంభం కాబోతోంది. ఈ మాసంలో పరమ శివుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. కార్తిక సోమవారం నాడు శైవక్షేత్రాలను దర్శిస్తే పుణ్యం లభిస్తుందని నమ్ముతారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్టి దృష్ట్యా ఆర్టీసీ బస్సులు నడిపేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.కార్తిక మాసంలో ఎక్కువ మంది భక్తులు పంచారామాలు, త్రిలింగ దర్శనం కోసం వెళ్తుంటారు. దీంతో వారికి తగ్గట్టు ఏపీఎస్ ఆర్టీసీ ప్యాకేజీలను ఆఫర్ చేస్తోంది. ఈ ప్యాకేజీలతోపాటు.. వనభోజనాలు, ఆలయాల సందర్శన కోసం చాలా మంది ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకున్నారు. వీటి కారణంగా గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఆదాయం సమకూరింది. ఈ నేపథ్యంలో.. ఈసారి కూడా గతేడాది కంటే ఎక్కువ సంఖ్యలో బస్సులను సిద్ధం చేస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా నుంచి పంచారామాలు, శైవ క్షేత్రాలకు ఈ ఏడాది 350 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి 150, జగ్గయ్యపేట నుంచి 34, తిరువూరు నుంచి 34, ఇబ్రహీంపట్నం నుంచి 25, విద్యాధరపురం నుంచి 15, ఆటోనగర్ నుంచి 30, గవర్నర్‌పేట 1 నుంచి 22, గవర్నర్‌పేట 2 డిపో నుంచి 40.. ఇలా మొత్తం ఒక్క ఎన్టీఆర్ జిల్లా నుంచే 350 ప్రత్యేక బస్సులను శైవ క్షేత్రాలకు నడిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈసారి డిమాండ్ ఎక్కువగా ఉండొచ్చని గతం కంటే సర్వీసులను పెంచినట్టు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. పంచారామాల ప్యాకేజీ కింద ఒకేరోజు భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, అమరావతి, సామర్లకోటలో క్షేత్రాలను దర్శించుకునే వీలు కల్పించారు. డిమాండ్‌ను బట్టి అరుణాచలం, సముద్ర స్నానాలకు కూడా బస్సులను తిప్పనున్నట్టు ఆర్టీసీ ఆఫీసర్లు చెబుతున్నారు.మరోవైపు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మహానంది, యాగంటి, శ్రీశైలం ఆలయాలకు ఒకటిన్నర రోజులో వెళ్లి వచ్చేలా.. త్రిలింగ దర్శిని ప్యాకేజీని ప్రకటించారు. వీటితోపాటు శ్రీశైలం, కొండవీడు, అన్నవరం, కర్ణాటకలోని దేవనహళ్లి తదితర ఆలయాలకు వేరుగా బస్సులు నడుపుతున్నారు. ఈ ప్యాకేజీలకు సంబంధించి ఆన్‌లైన్, ఆఫ్ లైన్‌లో వివరాలను అందుబాటులో ఉంచారుగత ఏడాది కార్తిక మాసంలో స్పెషల్ బస్సులు కిక్కిరిసిపోయాయి. రూ.86.44 లక్షల ఆదాయం వచ్చింది. 87 శాతం ఓఆర్ నమోదైంది. కిలోమీటరుకు రూ.58.72 జమ అయింది. కొవిడ్‌కు ముందు 2019లో వచ్చిన ఆదాయం కంటే ఇది ఎక్కువ. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ రద్దీ ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సత్తిబాబు దూరం అవుతున్నారా..



**విశాఖపట్టణం, అక్టోబరు 26, పెన్ పవర్:** ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీనియర్ నేత బొత్స సత్యనారాయణ. సామాజికపరంగా, ఆర్థికంగా ఆయన బలమైన నేత. ఉత్తరాంధ్రలో ఆయన మోస్ట్ సీనియర్ మాత్రమే కాదు.. ఎన్నో ఉన్నత పదవులు అనుభవించిన బొత్స సత్యనారాయణ వైసీపీ హైకమాండ్ పట్ల అసంతృప్తిగా ఉన్నారా? జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆయనకు రుచించడం లేదా? అన్న ప్రశ్నకు నిన్నటి జగన్ విజయనగరం జిల్లా పర్యటన స్పష?టం చేస్తుంది. ఎందుకంటే తన సొంత జిల్లాకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ వస్తే బొత్స సత్యనారాయణ మాత్రం హాజరు కాలేదు. ఎక్కడా ఆయన టూర్ లో కనిపించలేదు. గొర్ల గ్రామంలో పర్యటించిన జగన్ డయేరియా బాధితులను పరామర్శించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అయితే తన సొంత జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు కనీసం సమాచారం బొత్స సత్యనారాయణకు లేదంటున్నారు. అందుకే ఆయన ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారని చెబుతున్నారు. సత్తిబాబు లేకుండా తొలిసారి జగన్ విజయనగరం జిల్లాలో పర్యటించినట్లయింది. ఆయన గైర్హాజరీ కారణాలపై పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. బొత్స ఎందుకు రాలేదు? ఆయనలో ఉన్న అసంతృప్తి ఏంటి? జగన్ కు ఆయనకు దూరం పెరిగిందా? మొన్ననే కదా? ఎమ్మెల్సీ సీటు ఇచ్చి మరీ బొత్స సత్యనారాయణను శాసనమండలిలో చీఫ్ గా చేశారు. అలాంటి సత్తి బాబు ఎందుకు దుమ్మా కొట్టారన్న దానిపై పార్టీలో నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు.కానీ కొన్ని కారణాల వల్లనే బొత్స సత్యనారాయణ ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని చెబుతున్నారు. ప్రధానంగా ఉత్తరాంధ్రకు విజయసాయి రెడ్డిని ఇన్‌ఛార్జిగా నియమించడంతో సత్తిబాబు అసంతృప్తితో ఉన్నారని సమాచారం. గతంలో విజయసాయిరెడ్డి వల్లనే పార్టీకి ఇక్కడ డ్యామేజీ జరిగిందని, మళ్లీ జగన్ అదే తప్పు చేశారని బొత్స సత్యనారాయణ భావిస్తున్నారు. తనకు సంప్రదించకుండానే ఉత్తరాంధ్రకు ఇన్‌ఛార్జిని నియమించడం, అదీ విజయసాయిరెడ్డిన నియమించడంతోనే జగన్ విజయనగరం జిల్లా పర్యటనకు దూరంగా ఉన్నారని కొందరు నేరుగా చర్చించుకుంటున్నారు. విజయసాయిరెడ్డి నియామకం నచ్చని బొత్స తన అసంతృప్తిని ఈ విధంగా తెలియజేశారంటున్నారు. జిల్లాలోనే క్లీన్ స్వీప్ చేసి... మొన్నటి ఎన్నికలలో బొత్స సత్యనారాయణతో పాటు జిల్లాలో అన్ని నియోజకవర్గ స్థానాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. తొమ్మిదింటికి తొమ్మిదిస్థానాలు గెలుచుకున్నాయి. వైసీపీకి జీరో సీట్లు వచ్చాయి. జగన్ ఏకపక్ష నిర్ణయాల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని బొత్స సత్యనారాయణ భావిస్తున్నట్లు తెలిసింది. తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని కూడా ఆయన బాధపడుతున్నారని తెలిసింది. ఇప్పటికిప్పుడు ఆయన పార్టీ మారే ఆలోచన చేయకపోయినా తన అసంతృప్తిని మాత్రం అధినేత ఎదుట ఈ విధంగా వెళ్లగక్కారంటున్నారు. మరొకరు తాను వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాలేకపోతున్నానని ముందుగానే పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చారన్న వాదన కూడా వినిపిస్తుంది. మొత్తం మీద జగన్ టూర్ లో సత్తి బాబు లేకపోవడం హాట్ టాపిక్ గా మారింది.

## మహిళపై పిచ్చికుక్క దాడి తీవ్ర గాయలతో ఆసుపత్రికి తరలింపు



**పెన్ పవర్:**మేడ్చల్ మేడ్చల్ జిల్లా చర్లపల్లి డి విజన్ పరిధి ఇసి నగర్ కాలనీ లోని మహిళ పై పిచ్చికుక్క దాడి చేసి గాయపర్చడం స్థానికులను భయందోళనకు గురించేసింది. తీవ్ర గాయాలు కావడం తో మహిళ ను ఆసుపత్రికి తరలించారు. ఆరుబయట మొక్కలకు నీరుపోస్తున్న సమయంలో పిచ్చికుక్క దాడిచేసి 16చోట్ల కరవడంతో పరిస్థితి విషమంగా మారింది. . బయటికి వెళ్లాలన్నా జనాలు బయపడుతున్నారు. సంఘటనలు జరిగిన తరువాత కానీ జి హెచ్ ఎమ్ సి అధికారులు స్పందిస్తున్నారని ముందు జాగ్రత్త చర్యలు లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. పిచ్చికుక్కల బారినుండి జనాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.